నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com

ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ బుధవారం 5-7-2023 RNI No.52865/93·Postal No.HQ/SD/258/2021-2023 సంపుటి :29 సంచిక: 256 పేజీలు:6 వెల: రూ.1/-

తెలంగాణలో మూడు రోజులు భారీ వర్షాలు.. ఎల్లో అలెర్ట్ జారీ చేసిన వాతావరణశాఖ..

హైదరాబాద్, జులై 4: తెలంగాణలో రాగల మూడు రోజుల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి చాలాచోట్ల మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయని చెప్పింది. గాలులు దిగువ స్థాయిలో పశ్చిమ దిశ నుంచి తెలంగాణ మీదుగా వీస్తున్నాయని, దాంతో వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

మంగళవారం నుంచి బుధవారం ఉదయం వరకు జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, వరంగల్, హన్మకొండ, సిద్ధిపేట జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని తెలిపింది. పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, జనగాం, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. పలుచోట్ల ఉరుములు, మెరుపులతో వానలు పడుతాయని పేర్కొంది.

బుధవారం నుంచి గురువారం ఉదయం వరకు ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడే అవకాశాలున్నాయని అంచనా వేసింది. గురువారం నుంచి శుక్రవారం ఉదయం వరకు ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని తెలిపింది. ఈ మేరకు వాతావరణ శాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

గడ్డిపరకలను గడ్డపారలుగా మార్చిన మహాయోధుడు మన అల్లూరి : సీఎం కేసీఆర్

హైదరాబాద్, జులై 4: బ్రిటీష్ బానిస బంధాల్లో చిక్కుకుని భారతజాతి నలిగిపోతున్న వేళ విప్లవజ్యోతి అయి అవతరించిన వీర యోధుడు మన అల్లూరి సీతారామరాజు అని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రశంసించారు. అన్నెంపున్నెం ఎరుగనటువంటి మన్యం బిడ్డల కన్నీరు తుడిచి, గడ్డిపరకలను గడ్డపారలుగా మార్చిన మహాయోధుడు మన అల్లూరి అని కొనియాడారు. ఆయన భారతమాత గర్వించేటటువంటి ఉత్తమ తనయుడు, నిర్మల దేశభక్తుడు, నిజమైన యోగి పుంగవుడు అల్లూరి అని కేసీఆర్ పేర్కొన్నారు. స్వాతంత్ర్య పోరాట యోధుడు అల్లూరి సీతారామరాజు 125వ జయంతి ఉత్సవాలను గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించారు. ఈ వేడుకలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో పాటు ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరై ప్రసంగించారు.

ఆ మహనీయుడి 125వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం యావత్ జాతి కర్తవ్యం అని కేసీఆర్ తెలిపారు. ఈ కర్తవ్యాన్ని భక్తిశ్రద్ధలతో నిష్ఠతో నిర్వహించిన క్షత్రియ సేవా సమితిని మనస్ఫూర్తిగా నేను అభినందిస్తున్నాను. ఈ ఉత్సవాలు అల్లూరి సీతారామరాజు పోరాట చైతన్యాన్ని, దేశభక్తిని కొత్త తరానికి ఘనంగా చాటిచెబుతాయని నేను విశ్వసిస్తున్నాను. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సమక్షంలో ఈ ఉత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించడం చాలా సముచితం. ఇలాంటి గొప్ప కార్యక్రమానికి నన్ను ఆహ్వానించడం, నేను పాల్గొనడం జరిగింది అని కేసీఆర్ పేర్కొన్నారు.

ఉద్యమ సందర్భంలో అల్లూరి పాటను అనేక సార్లు విన్నా..

యాక్టర్ కృష్ణ అల్లూరి సీతారామ రాజు సినిమా నిర్మించి ఉండకపోతే, అందులో శ్రీశ్రీ లాంటి మహాకవి తెల్లవాడి గుండెల్లో నిదురించినవాడా.. మా నిదురించిన పౌరుషాగ్ని రగిలించిన వాడా.. అనే పాట కూడా చాలా చాలా పాపులర్ అయింది అని కేసీఆర్ గుర్తు చేశారు. అల్లూరి ప్రేమికులందరు కూడా ఆ పాటను నిరంతరంగా వింటారు. తెలంగాణ ఉద్యమ సందర్భంలో కూడా ఈ పాటను నా కారులో అనేకసార్లు పెట్టుకుని విన్నాను అని కేసీఆర్ తెలిపారు.

మన అల్లూరిది చాలా గొప్ప చరిత్ర..

మార్జినలైజ్‌డ్ సెక్షన్ల మీద ఎప్పుడైతే దాడి సంభవిస్తదో అప్పుడు కొందరు వీరులు ఉద్భవించి వాళ్లకు శాంతి కలుగజేస్తరు అని కేసీఆర్ పేర్కొన్నారు. చాలా గొప్ప చరిత్ర మన అల్లూరిది. చాలా చిన్న వయసులో అంత పెద్ద ప్రేరణ వారికి ఎలా కలిగిందో అందుకే నేను దైవాంశ సమ్మితులు అని చెప్పింది. అంత పిన్న వయసులో ఆ ప్రజలు పడే బాధలు చూడలేక, వారు ఆ యుద్ధరంగంలో దూకి 26 సంవత్సరాల కాలంలోనే రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించాడు. భారతజాతి గర్వంగా చెప్పుకునే అనేక మంది స్వాతంత్ర్య సమరయోధులు.. భగత్ సింగ్ కావొచ్చు, ఆజాద్ చంద్రశేఖర్ కావొచ్చు.. సుభాష్ చంద్రబోస్ కావొచ్చు.. వారి సరసన మేము తక్కువకాదు అని మన తెలుగు జాతిని నిలబెట్టి, మనందరం గర్వించేటటువంటి మహనీయుడు మన అల్లూరి సీతారామరాజు. మేం తక్కువ కాదు అని నిరూపించిన వారి త్యాగనిరతిని, చివరకు చనిపోతూ కూడా దేశం గురించే మాట్లాడి, దేశం కోసం ప్రాణాలర్పించారు అని కేసీఆర్ గుర్తు చేశారు.

ఆ మహనీయుడి పోరాటం వల్లే గౌరవంగా ఉన్నాం..

మహాత్మాగాంధీ అహింస సిద్ధాంతాన్ని ప్రవచించిన వ్యక్తి.. అయినప్పటికీ ఆయన కూడా అల్లూరి సీతారామరాజును ప్రశంసించకుండా ఉండలేను అని గాంధీ స్టేట్‌మెంట్ ఇచ్చారు. అది రికార్డు అయి ఉంది అని కేసీఆర్ గుర్తు చేశారు. అటువంటి మహానీయుడు చేసినటువంటి ఆ పోరాటం వల్ల మనందరం ఇవాళ గౌరవంగా, సమున్నతంగా ఈ ఉత్సవాలను నిర్వహించుకుంటున్నాం. ఈ ఉత్సవాలను గౌరవంగా చేపట్టి, ఈ అమృత్ మహోత్సవ్‌లో అల్లూరి సీతారామరాజును చేర్చి, వారికి తగినటువంటి గౌరవాన్ని కల్పించిన కేంద్ర ప్రభుత్వానికి తెలుగు జాతి ప్రజలందరి తరపున ధన్యవాదాలు చెబుతున్నాను అని కేసీఆర్ తన ప్రసంగాన్ని ముగించారు.

మహారాష్ట్రలో ఘోర ప్రమాదంలో 10 మంది మృతి

ముంబై జూలై 4 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: మహారాష్ట్రలోని ధూలే జిల్లాలో మంగళవారం దారుణం జరిగింది. హైవేపై ప్రయాణిస్తున్న ఓ లారీ అదుపుతప్పి, వాహనాలను ఢీకొడుతూ, ఓ హోటల్‌లోకి దూసుకెళ్లింది. ఈ ఘోర ప్రమాదంలో 10 మంది ప్రాణాలు కోల్పోగా, 20 మందికిపైగా గాయపడ్డారు. గాయపడినవారిని సిర్పూర్, ధూలేలలోని ఆసుపత్రులకు తరలించి, చికిత్స చేయిస్తున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మధ్య ప్రదేశ్ నుంచి ధూలే వైపు వెళున్న లారీ మంగళవారం ఉదయం 10.45 గంటల ప్రాంతంలో ముంబై-ఆగ్రా హైవేపై పలస్నేర్ గ్రామం సమీపంలో ఘోర ప్రమాదానికి గురైంది. ఈ లారీ బ్రేకులు ఫెయిల్ అవడంతో డ్రైవర్ అదుపు చేయలేకపోయారు. దీంతో రెండు మోటారు సైకిళ్లను, ఓ కారును, మరో కంటెయినర్‌ను ఢీకొట్టింది. అదే వేగంతో బస్టాప్ పక్కన ఉన్న ఓ హోటల్‌లోకి దూసుకెళ్లింది. ఆ తర్వాత తలక్రిందులైంది. ఈ ఘోర ప్రమాదంలో 10 మంది ప్రాణాలు కోల్పోగా, 20 మందికిపైగా గాయపడ్డారు. గాయపడినవారిని సిర్పూర్, ధూలేలలోని ఆసుపత్రులకు తరలించి, చికిత్స చేయిస్తున్నారు. ఈ ప్రమాదం బాధితుల్లో బస్టాప్‌లో బస్సు కోసం వేచి చూస్తున్న ప్రయాణికులు కూడా ఉన్నారు

హైదరాబాద్ మెట్రో రైల్ సరికొత్త రికార్డు..

- సోమవారం 5 లక్షల 10 వేల మంది ప్రయాణం

హైదరాబాద్ జూలై 4 (ఎక్స్ ప్రెస్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో ప్రయాణికులతో మెట్రో స్టేషన్‌లు రద్దీగా మారాయి. మెట్రో రైళ్లలో రోజూవారీగా ప్రయాణించే వారి సంఖ్యల లక్షల్లోనే ఉంది. నగరంలో పలు మెట్రో స్టేషన్లలో ప్రయాణికుల రద్దీ బాగా పెరిగింది. మెట్రో రైళ్లలో రోజూవారీగా ప్రయాయణించే వారు 5 లక్షలకు పైగా ఉన్నారు. రోజువారీగా ప్రయాణికుల సంఖ్య 5 లక్షల మార్క్ దాటింది.దీంతో హైదరాబాద్ మెట్రో రైల్ సరికొత్త రికార్డు సృష్టించింది. నిన్న (సోమవారం) హైదరాబాద్ మెట్రో రైళ్లలో 5 లక్షల 10 వేల మంది ప్రయాణికులు ప్రయాణించారని మెట్రో అధికారులు తెలిపారు. ఇప్పటి వరకు 40 కోట్ల మంది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చినట్లు హైదరాబాద్ మెట్రో పేర్కొంది.

ప్రభుత్వ ఆధ్వర్యంలో జిల్లాకో రైస్‌మిల్.. ఒక్కోదానికి రూ. 250 కోట్ల ఖర్చు.. సీఎం కేసీఆర్ కీలక నిర్ణయం: పోచారం

నిజామాబాద్, జులై 4: ప్రభుత్వం రైతాంగానికి ప్రాధాన్యం ఇవ్వడం వల్ల తెలంగాణ అన్ని రంగాల్లో సుభిక్షంగా తయారవుతుందని శాసనసభా స్పీకర్ పోచారం శ్రీనివాస రెడ్డి అన్నారు. కామారెడ్డి జిల్లా పాత బాన్సువాడ రోడ్డులో నూతనంగా నిర్మించిన వ్యవసాయ శాఖ సహాయ అధికారి కార్యాలయం, రైతు బంధు సమన్వయ సమితి కార్యాలయం, వ్యవసాయ శాఖ షాపింగ్ కాంప్లెక్స్ లను మంగళవారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రైతును కాపాడితే అన్ని కుల వృత్తులు, రంగాలను కాపాడినట్లేనని అభిప్రాయ పడ్డారు. ' రైతు పక్కకు తప్పుకుంటే మిగిలిన రంగాలు, కుల వృత్తులు దెబ్బతింటాయి. రైతు తాను బతకడంతో పాటుగా పదిమందిని బతికిస్తాడు. మంచి పంటలు పండి, రైతుల దగ్గర డబ్బులు ఉంటే కొనుగోలు శక్తి పెరిగి వ్యాపార రంగం బాగుంటుందని' పేర్కొన్నారు. 2014 తరువాత తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ రంగంలో చాలా మార్పులు వచ్చాయని వెల్లడించారు.

రైతుబంధు డబ్బులు రావడంతో బీడు భూములు కూడా సాగులోకి వచ్చాయని తెలిపారు. రైతులు ఆధునిక పద్ధతులపై అవగాహన పెంచుకోవడంతో పాటుగా, నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. తెలంగాణ విత్తన భాండాగారమని ఏటా వందల కోట్ల రూపాయల విలువైన విత్తనాలు ఎగుమతి అవుతున్నాయని స్పీకర్ వివరించారు.

జిల్లాకో రైస్‌మిల్లు..

ప్రైవేట్ మిల్లర్ల బాధలను తప్పించడానికి ముఖ్యమంత్రి జిల్లాకు ఒక రైస్ మిల్లు(ఖీతిఇవ ఎతిశ్రీశ్రీ)ను ఏర్పాటు చేయడానికి నిర్ణయించారని తెలిపారు. ఒక్కో మిల్లుకు రూ. 250 కోట్ల పెట్టుబడి, గంటకు అరవై టన్నుల కెపాసిటీ కలిగి ఉంటుందన్నారు. అనుబంధం పరిశ్రమలు కూడా ఏర్పాటు చేస్తారని తెలిపారు. బాన్సువాడ ప్రాంతంలో కూడా ఒక మిల్లు ఏర్పాటు చేస్తారని వివరించారు. పక్కనే ఉన్న తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలు బియ్యం లేక పంపించమని తెలంగాణను కోరుతున్నారని తెలిపారు. వానాకాలం పంటల సాగు కోసం నిజాంసాగర్ ప్రాజెక్టులో ప్రస్తుతం 5 టీఎంసీలు ఉండగా అవసరమైన మరో 5 టీఎంసీలు ఇవ్వడానికి సీఎం హామీ ఇచ్చారని తెలిపారు. పేద ప్రజలను మరోసారి మోసం చేసేందుకు నాటకాలు ఆడుతుందని , పెన్షన్‌ను రూ.4వేలు ఇస్తామని మాయమాటలు చెబుతుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విత్త నాభివృద్ధి సంస్థ ఎండీ, అంతర్జాతీయ విత్తన సర్టిఫికేషన్ సంస్థ అధ్యక్షుడు. డాక్టర్ కేశవులు, రైతుబంధు జిల్లా అధ్యక్షుడు డి. అంజిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ బోర్లం నర్సింహులు, సొసైటీ చైర్మన్ ఎర్వ కృష్ణా రెడ్డి, ప్రజా ప్రతినిధులు, నాయకులు, వ్యవసాయ శాఖ అధికారులు, పాల్గొన్నారు.

బైకును ఢీకొట్టిన కారు.. ముగ్గురు ఇంజినీరింగ్ విద్యార్థులు మృతి

హైదరాబాద్, జులై 4:అతివేగంతో కారును బైక్ ఢీకొనడంతో ముగ్గురు విద్యార్థులు చనిపోయిన ఘటన రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం సాయంత్రం చోటు చేసుకుంది. దీనికి సంబంధించి ఇబ్రహీంపట్నం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కందుకూరు మండల కేంద్రానికి చెందిన ఎస్ నారాయణ రెడ్డి, లంగర్ హౌస్ డిఫెన్స్ కాలనీకి చెందిన ఇ. భాను ప్రసాద్, హస్తినాపూర్ కు చెందిన కె నవీన్ ముగ్గురు విద్యార్థులు ఇబ్రహీంపట్నం సమీపంలోని భారత్ ఇంజనీరింగ్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు.

వీరు ముగ్గురు ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని రాయపోలు నుంచి ఇబ్రహీంపట్నం వైపు టీఎస్08జీపీ0552 నంబరు గల బైకుపై వస్తున్నారు. ఇబ్రహీంపట్నం వైపు నుంచి రాయపోలు వైపు వెళున్న ఏపీ28బిఎస్0010 నెంబర్ గల కారు జనార్న దాటిన తర్వాత హెచ్చి పెట్రోల్ పంప్ వద్దకు రాగానే వేగంగా ఢీకొన్నాయి. కారు బైకు ఓవర్ స్పీడ్ గా ఉండడంతో బైక్ పై ప్రయాణిస్తున్న ముగ్గురు విద్యార్థులు తీవ్ర రక్తస్రావంతో అక్కడికక్కడే మృతి చెందారు.

తెలంగాణకు మరో భారీ పెట్టుబడి.. హర్షం వ్యక్తం చేసిన మంత్రి కేటీఆర్

హైదరాబాద్, జులై 4:: తెలంగాణకు పెట్టుబడుల ప్రవాహం కొనసాగుతూనే ఉంది. తాజాగా మరో భారీ పెట్టుబడి వచ్చింది. ఆరిజెన్ ఫార్మా సంస్థ హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టనున్నట్లు ప్రకటించింది. ఈ ఫార్మా సంస్థ జీనోమ్ వ్యాలీలో 40 మిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టనుంది. 250 మందికి పైగా ఉపాధి కల్పించనుంది. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో బయో మ్యానుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీ ఏర్పాటు చేయనుంది.రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్‌తో సమావేశం అనంతరం ఆరిజెన్ ఫార్మా సంస్థ ఈ విషయాన్ని ప్రకటించింది. ఆరిజెన్ ఫార్మా సంస్థ నిర్ణయంపై మంత్రి కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు.

విద్యార్థులకు ఉపశమనం.. అడ్మిషన్లు రద్దు చేసుకుంటే ఫీజు రీఫండ్ చేయాల్సిందే

హైదరాబాద్, జులై 4:విద్యార్థులకు ఉపశమనం కలిగించే వార్త ఇది. ఒక కాలేజీలో సీటు పొందిన తర్వాత.. మళ్లీ సెకండ్ ఫేజ్‌లో మరో కాలేజీలో సీటు పొందిన విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్(యూజీసీ) కీలక నిర్ణయం తీసుకుంది.

ఫస్ట్ ఫేజ్‌లో సీటు రావడంతో ఫీజు చెల్లించిన విద్యార్థులు.. మళ్లీ సెకండ్ ఫేజ్‌లో వేరే కాలేజీలో సీటు పొందితే.. మొదటగా చెల్లించిన ఫీజును సదరు విద్యార్థి పొందలేకపోతున్నాడు. ఆయా కాలేజీల యాజమాన్యాలు విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో అలాంటి విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఉపశమనం కలిగిస్తూ యూజీసీ కీలక నిర్ణయం తీసుకుంది.

2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి ఫీజులు రీఫండ్ పొందేందుకు యూజీసీ కొన్ని మార్గదర్శకాలు జారీ చేసింది. ఈ ఏడాది సెప్టెంబర్ 30లోపు అడ్మిషన్లు రద్దుచేసుకున్నా.. మరో కాలేజీలో చేరినా విద్యార్థులు చెల్లించిన పూర్తి ఫీజును రీఫండ్ చేయాలని ఉన్నత విద్యాసంస్థలను యూజీసీ ఆదేశించింది. విద్యాసంస్థ విడుదల చేసిన ప్రాస్పెక్టస్, నోటిఫికేషన్‌ల్లో ఏ నిబంధనలున్నా.. వాటితో సంబంధం లేకుండా సెప్టెంబర్ 30లోపు విద్యార్థులు అడ్మిషన్లు రద్దుచేసుకున్నా, మరో కాలేజీకి మారినా ఫీజు మొత్తాన్ని సంబంధిత విద్యార్థి ఖాతాకు బదలాయించాలని యూజీసీ ఆదేశించింది.

మరి అక్టోబర్ 31 లోపు అడ్మిషన్లు రద్దు చేసుకుంటే..?

ఇక విద్యార్థి అక్టోబర్ 31లోపు అడ్మిషన్లు రద్దుచేసుకుంటే ప్రాసెసింగ్ ఫీజు కింద రూ. 1000 మాత్రమే మినహాయించుకోవచ్చు. ఇక అక్టోబర్ 31 తర్వాత అడ్మిషన్ల రద్దు, ఫీజుల వాపస్‌పై యూజీసీ కొన్ని స్లాబులను విధించింది.

అడ్మిషన్ల గడువు పూర్తయ్యి 30 రోజుల ముగిసిన తర్వాత ఎట్టి పరిస్థితుల్లో ఫీజుల వాపసు చేయరు.

నేటి కందం- నేటికి అందం

కం॥ బూటుగ - ప్రజల మనంబున
నాటుగ - ధరలూనగ కిమ నాభిశి - ధ్వితలూనన్
నూటిటను సిద్ధాంతములను
జిటుగ ప్రచురించి నట్టి దినమీనాడే!!

(5-7-1687 న్యూటను సిద్ధాంతం ప్రచురింపబడిన రోజు...)

-రాధశ్రీ
సెల్:9494481210

ఒకే ప్రపంచం, ఒకే జీవితం - జునోటిక్ వ్యాధులను అరికట్టలేమా !

(06 జూలై 'ప్రపంచ జునోసిస్ దినం' సందర్భంగా)

కరోనా వైరస్ పుట్టిల్లు అయిన చైనాలోని వూహాన్ నగరంలో గబ్బిలాల నుంచి మనిషికి సంక్రమించిన మహమ్మారితో కోవిడ్-19 వ్యాధి ప్రపంచవ్యాప్తంగా మానవాళిని భయకంపితం చేయడం మనకు తెలుసు. కరోనా లేదా సార్స్‌కోవి-2 మహమ్మారి విపత్తుతో పాటు కుక్క కాటు నుంచి సంక్రమించే రాబిస్, ఎలుకలు/ఈగల (రొడెంట్ ఫ్లియ్) నుంచి సంక్రమించే బాక్టీరియాతో ప్లేగ్ వ్యాధి లాంటి అనేక రోగాలు జంతువుల నుంచి మానవాళికి వైరస్, బాక్టీరియా, ఫంగస్, పరాన్నజీవుల రూపంలో సంక్రమిస్తున్నాయి. లూయిస్ పాస్చర్ కనుగొన్న రాబిస్ వ్యాధి టీకాను ప్రజలకు అందుబాటులో తెచ్చిన రోజు 06 జూలై 1885కు గుర్తుగా ప్రతి ఏట ప్రపంచ జునోసిస్ దినం జరుపుకొనుట ఆనవాయితీగా మారింది. ప్రాణాంతకంగా మారుతున్న జునోటిక్ వ్యాధుల పట్ల సామాన్య జనానికి సంపూర్ణ అవగాహన పరచడానికి "ప్రపంచ జునోసిస్ దినం" వేదిక ఉపయోగపడుతున్నది. ప్రపంచ జునోసిస్ దినం-2023 నినాదంగా "ఒకే ప్రపంచం, ఒకే ఆరోగ్యం : జునోటిక్ వ్యాధులను కట్టడి చేద్దాం (వన్ వరల్డ్, వన్ హెల్త్ : ప్రివెంట్ జునోసిసెస్)" అనబడే అంశాన్ని తీసుకొని అవగాహన కల్పిస్తున్నారు.

జునోటిక్ వ్యాధుల నిర్వచనం:

జంతువుల నుంచి మానవులకు లేదా మానవుల నుంచి జంతువులకు సోకే వ్యాధులను 'జునోటిక్ వ్యాధులు' అంటాం. జునోసిస్ వ్యాధులను 1880లో రుడాల్ఫ్ విర్చవ్ గుర్తించారు. 1959లో ఐరాసలోని డబ్ల్యూహెచ్ఓ జునోటిక్ వ్యాధులను నిర్వచించింది. గృహంలో పెంచుకునే సాదు జంతువులైన పశువులు/మేకలు/గొర్రెలు/బర్రెలు/కోళ్లు/కుక్కలు/బాతులు/పిల్లలు, వన్య వేట జంతువులు, పరిశోధనలకు వాడుకునే జంతువుల నుంచి జునోటిక్ వ్యాధులు మనుషులకు సోకుతాయి. ముఖ్యమైన జునోటిక్ వ్యాధుల్లో ఇన్ఫ్లుయెంజా, వెస్ట్ నైల్, ఆంత్రాక్స్, బొవైన్ టిబి, సాల్మనెలోసిస్, ప్లేగ్, సార్స్‌కోవి/మెర్స్‌కోవి, రాబిస్, హెచ్ఐవి-ఏయిడ్స్, ఎబోలా వైరస్, డెంగ్యూ, ఎన్సిఫలైటిస్, హెపటైటిస్-ఈ, మలేరియా, స్వైన్ ఫ్లూ, బ్రూసెల్లోసిస్, లైమ్ రోగం లాంటివి అనేకం వస్తాయి. సాధారణంగా సకశేరుకాల (వర్టిబ్రేట్స్) నుంచి మానవులకు సోకే వ్యాధులే అతి ప్రధానమైన జునోటిక్ రోగాలుగా గుర్తించబడుతున్నవి.

జునోటిక్ వ్యాధులు ప్రాణాంతకం:

ప్రపంచదేశాల్లో 66 శాతం వ్యాధులు జునోటిక్ వర్గంలోకి వస్తాయి. దాదాపు 200 రకాల జునోటిక్ వ్యాధులు గుర్తించబడినాయి. ఈ వ్యాధులతో ప్రతి ఏటా దాదాపు బిలియన్ కేసులు, మిలియన్ల మరణాలు సంభవిస్తున్నాయని తెలుస్తున్నది. జంతు మాంసం, గుడ్లు, పాల ఉత్పత్తులు, జంతువులు కొరికిన పండ్లు, గాలి పీల్చడం, జంతు స్పర్శ, సాదు జంతువులతో సహజీవనం చేయడం, దోమ కాటు, ఈగలు లాంటి మాధ్యమ జంతువుల నుంచి వ్యాధులు మానవులకు సంక్రమిస్తాయి. దోమలు, ఈగల నుంచి (వెక్టర్-బోర్న్) సంక్రమించే జునోటిక్ వ్యాధుల వల్ల ప్రాణాపాయం అధికంగా ఉంటుంది. జంతువుల లాలాజలం, రక్తం, మూత్రం, మలం లాంటివి తాకడంతో జునోటిక్ వ్యాధులు మానవులకు సోకుతాయి. అపరిశుభ్ర నీరు వాడినపుడు కూడా జునోటిక్ రోగాలు సంక్రమిస్తాయి. గర్భిణి స్త్రీలు, ఐదేండ్ల లోపు పిల్లలు, దీర్ఘకాలిక రోగులు, వయోవృద్ధులు, రోగనిరోధకశక్తి తక్కువగా ఉన్న వారు, కాన్సర్ రోగులకు జునోటిక్ వ్యాధులు ప్రాణాంతకం కూడా కావచ్చని గమనించాలి.

భారత్‌లో జువోటిక్ వ్యాధులు:

ఇండియాలో 75 శాతం కేసులే కాకుండా అధిక మరణాలు కూడా జునోటిక్ వ్యాధులతోనే జరుగుతున్నాయి. 1898లో 120 లక్షల మంది ప్లేగ్‌తో మరణించడం జరిగింది. ప్రతి ఏట దాదాపు 20,000 మరణాలు ఒక్క కుక్క కాటుతోనే (రాబిస్) జరుగుతున్నాయి. ఏడాదికి 17 లక్షల ప్రజలు పలు రకాల జంతువుల కాటుకు లోనవుతున్నారు. దేశంలోని 80 శాతం గ్రామీణుల జీవితాలు సాదు జంతువులతో సమీప బంధాన్ని కలిగి ఉంటారు. బొవైన్ టిబి, ఆంత్రాక్స్, బాక్టీరియా సంబంధ వ్యాధులు, రాబిక్, బ్రుసెల్లోసిస్, జపనీస్ ఎన్‌సెఫలైటిస్, ప్లేగ్, నీపా లాంటి అనేక జునోటిక్ వ్యాధులు సంక్రమిస్తున్నాయి. అధిక జనాభా, పేదరికం, అవగాహనాలేమి, నిరక్షరాస్యత, వైద్య ఆరోగ్య వసతుల లేమి, అందరికి టీకాలు వేయకపోవడం, పరిసరాల అపరిశుభ్రత, జంతువులతో నిర్లక్ష్యంగా సహజీవనం చేయడం, వ్యక్తిగత అపరిశుభ్రత లాంటి కారణాలతో భారతదేశం జునోటిక్ వ్యాధుల కేంద్రంగా పరిణమించింది.

జునోటిక్ వ్యాధుల కట్టడి మార్గాలు:

అలోపతి వైద్యులు, వెటర్నరీ వైద్యులు, అంటువ్యాధుల నిపుణుల మధ్య సమన్వయంతోనే జునోటిక్ వ్యాధుల కట్టడి జరుగుతుందని తెలుసుకోవాలి. చేతులను తరుచుగా శుభ్రం చేయకపోవడం, దోమ తెరలు లేదా రిపలెంట్స్ వాడడం, ఆహారాన్ని కలుషితం కాకుండా చూడడం, జంతువులను తాకకుండా ఉండడం లేదా తాకిన పిదప చేతులు శుభ్రం చేసుకోవడం, జంతువుల గోళ్లతో గాయం కాకుండా జాగ్రత్తగా ఉండడం, సాదు జంతువులకు టీకా వేయించడం, వెటర్నరీ వైద్యులతో సాదు జంతువులకు చికిత్స చేయించడం, జంతువులను తాకే సందర్భంలో గ్లౌజ్‌లను వాడడం, జంతువులు తిరిగే పరిసర ప్రదేశాలను శుభ్రంగా ఉంచడం, వన్యప్రాణుల పట్ల జాగ్రత్తగా ఉండడం లాంటి పలు చర్యలు జునోటిక్ వ్యాధులు సోకకుండా అడ్డుకుంటాయి.

తీసుకోవలసిన జాగ్రత్తలు:

చేతులను తరుచుగా శుభ్రం చేయకపోవడం, దోమ తెరలు లేదా రిపలెంట్స్ వాడడం, ఆహారాన్ని కలుషితం కాకుండా చూడడం, జంతువులను తాకకుండా ఉండడం లేదా తాకిన పిదప చేతులను సబ్బుతో శుభ్రం చేసుకోవడం, జంతువుల గోళ్లతో గాయం కాకుండా జాగ్రత్తగా ఉండడం, సాదు జంతువులకు టీకా వేయించడం, వెటర్నరీ వైద్యులతో జంతువులకు చికిత్స చేయించడం, జంతువులను తాకే సందర్భంలో గ్లౌజ్‌లను వాడడం, జంతువులు తిరిగే పరిసర ప్రదేశాలను శుభ్రంగా ఉంచడం, వన్యప్రాణుల పట్ల జాగ్రత్తగా ఉండడం లాంటి పలు చర్యలు జునోటిక్ వ్యాధులు సోకకుండా అడ్డుకుంటాయి.

జీవవైవిధ్యానికి భంగం కలిగించకుండా వణ్యప్రాణులు, పెంపుడు జంతువుల పట్ల తగు జాగ్రత్తగా ఉంటూ, సకల ప్రాణికోటి రక్షణే మాధవ సేవ అని భావించి జునోటిక్ వ్యాధులు రాకుండా అప్రమత్తంగా ఉందాం. సమస్త ప్రజానీకం జంతు సంబంధ వ్యాధి వ్యాప్తి పట్ల సంపూర్ణ అవగాహన కలిగి తగు జాగ్రత్తలు తీసుకుంటూ ఆరోగ్యకర కుటుంబాలను నిర్మించుకోవాలని కోరుకుందాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

ఎపి అధ్యక్షురాలిగా దగ్గుబాటి పురంధీశ్వరి, తెలంగాణ ప్రెసిడెంట్ గా జి కిషన్ రెడ్డి

న్యూఢిల్లీ, జులై 4: ఉభయ తెలుగు రాష్ట్రాల అధ్యక్షులను బిజెపి నేడు మార్పు చేసింది.. తెలంగాణకు కిషన్ రెడ్డి, ఎపికి పురంధీశ్వరీలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కాగా బీజేపీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడి మార్పువిషయాన్ని ప్రస్తుత బీజేపీ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజుకు సమాచారం అందించింది.. ఈ విషయాన్ని సోము వీర్రాజుకు జేపీ నడ్డా ఫోన్ చేసి చెప్పారు. కాగా దగ్గుబాటి పురంధీశ్వరీని కొత్త అధ్యక్షురాలిగా నియమించారు. కాగా తెలంగాణ అధ్యక్షుడిగా జి కిషన్ రెడ్డి నియమితులయ్యారు.. ప్రస్తుత అధ్యక్షుడు బండి సంజయ్ ను ఆ భాధ్యతల నుంచి తప్పించారు.. అంతకు ముందు బండి తన అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు.. ఇక ఈటల రాజేందర్ ను తెలంగాణ ఎన్నికల కమిటీ ఛైర్మన్ బాధ్యతలను అప్పగించారు..

రేణిగుంట విమానాశ్రయంలో సీఎం జగన్ కు ఘనస్వాగతం

తిరుపతి, జులై 4:రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇవాళ చిత్తూరు జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో కాసేపటి క్రితం రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈనేపథ్యంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఘనస్వాగతం లభించింది. వీరి వెంట రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి నిడిరి అప్పలరాజు, రాష్ట్ర వైద్య శాఖ మంత్రి విడదల రజని ఉన్నారు.

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జిల్లా ఇంఛార్జి మంత్రి నారాయణ స్వామి, రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భ గనుల శాఖ మంత్రి, పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి, ఎమ్మెల్సీలు బల్లి కళ్యాణ చక్రవర్తి, సిపాయి సుబ్రమణ్యం, తిరుపతి జిల్లా కలెక్టర్ కె వెంకటరవణారెడ్డి, ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి, జెసి డి కె బాలాజీ, నగరపాలక సంస్థ కమిషనర్ హరిత స్థానిక ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, సూళ్లురుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, నేదురుమల్లి రాంకుమార్, తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ శిరీష, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి, టీటీడీ బోర్డు సభ్యులు పోకల అశోక్ కుమార్, జిల్లా పక్ష్ బోర్డు చైర్మన్ సిరాజ్ భాషా, ఆర్డీవోలు రామారావు, కనక నరసరెడ్డి తదితరులు, ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. అనంతరం చిత్తూరు జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనుటకు ముఖ్యమంత్రి హెలికాప్టర్ లో బయల్దేరి వెళ్ళారు. వీరి వెంట ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి, మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, సిదిరి అప్పల రాజు ఉన్నారు.

అయిల్ ట్యాంకర్ ఆటో ఢీ - ఒకరి మృతి..

అమరావతి, జులై 4: ఆత్మకూరు మండలపరిధిలో అమలాపురం వద్ద మంగళవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఆటో ఆయిల్ ట్యాంకర్ ఆటోను కొనడంతో ఆటోలో ప్రయాణిస్తున్న ఒకరు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఐదు మందికి తీవ్ర గాయాలయాయి. ప్రమాదంలో గాయపడిన వారిలో ముగ్గురు పరిస్థితి విషమంగా ఉంది. ప్రమాదంలో చనిపోయిన వ్యక్తి కర్నూలు పట్టణానికి చెందిన మేదరి నాగన్న గా గుర్తించిన పోలీసులు

మరో సంచలనానికి తెరలేపిన రిలయన్స్ జియో

-రూ. 999 లకే జియోభారత్ 4జి ఫోన్‌ను

జూలై 7 నుంచి మార్కెట్లోకి 1 మిలియన్ జియో భారత్ 4జీ ఫోన్లు

ముంబాయ్ జూలై 4 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);రిలయన్స్ జియో మరో సంచలనానికి తెరలేపింది. జియోభారత్ 4జి ఫోన్‌ను భారత్‌లో విడుదల చేసింది. 2జీ నుంచి 4జీకి ప్రమోట్ చేసే క్రమంలో 'జియో భారత్' పేరుతో ఈ ఫోన్ లాంచ్ చేసింది. కార్బన్ కంపెనీ భాగస్వామ్యంలో అందుబాటులో తీసుకొచ్చింది. దీని ధర రూ. 999గా నిర్ణయించింది. జూలై 7 నుంచి 1 మిలియన్ జియో భారత్ 4జీ ఫోన్లు మార్కెట్లోకి విక్రయించనుంది. 28 రోజుల వ్యాలిడిటీ లభిస్తుంది. 14 జీబీ డేటా (రోజుకు 0.5జీబీ) వస్తుంది. అదే సంవత్సరానికి అయితే 1234తో రీఛార్జ్ చేయాల్సి ఉంటుంది. రోజుకు 0.5 జీబీ చొప్పున మొత్తం 168జీబీ డేటా లభిస్తుంది.గా.. దేశంలో ఇప్పటివరకు 25 కోట్లమంది జియో మొబైల్స్ వాడుతున్నారని రిలయన్స్ జియో చైర్మన్ ఆకాష్ అంబానీ తెలిపారు. ప్రతి ఒక్కరికీ ఇంటర్నెట్ అందించాలని జియో లక్ష్యంగా పెట్టుకుందన్నారు. అందులో భాగంగానే జియో భారత్‌ను తీసుకొచ్చినట్లు తెలిపారు. ఈ మొబైల్‌కు నెలకు రూ.123 రీఛార్జ్ చేయాల్సి ఉంటుంది.

అంతా తూచ్ ! ... ఆయనకే చెల్లింది

హైదరాబాద్ జూలై 4 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);తెలంగాణ బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ రావు మాట మార్చేశారు. పదేళ్లుగా పార్టీ కోసం శ్రమిస్తున్నా ఎలాంటి పదవి లేకపోవడంతో గత కొన్నిరోజులుగా ఆయన తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నారన్న విషయం తెలిసిందే. అంతేకాదు.. దీనికి తోడు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండటంతో ఈ వార్తలకు మరింత బలం చేకూరినట్లయ్యింది. మరోవైపు తన ముఖ్య అనుచరుల దగ్గర పదవుల విషయంలో అన్యాయం జరుగుతోందని త్వరలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటించాల్సిన సమయం ఆసన్నమైందని కూడా వార్తలు గుప్పుమన్నాయి. సరిగ్గా ఇదే సమయంలో ఢిల్లీ నుంచి పిలుపొచ్చింది. అయితే.. హస్తినకు వెళ్లిన తర్వాత కూడా కేంద్ర, రాష్ట్ర నాయకత్వంపై, ప్రస్తుత రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దీంతో ఒక్కసారిగా ఈ కామెంట్స్ గల్లీ నుంచి ఢిల్లీ వరకూ హాట్ టాపిక్ అయ్యాయి. అయితే.. గంట వ్యవధిలోనే ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో మాట్లాడుతూ.. అబ్బే.. తాను ఆ కామెంట్స్ చేయలేదని ఏదో సరదాగా అంటే మీడియా చానెల్స్ సీరియస్‌గా తీసుకున్నాయని మాట మార్చేశారు. అంతా తూచ్..!నేను పార్టీ నాయకత్వాన్ని ధిక్కరించేవాడిని కాదు. నేను క్రమశిక్షణ కలిగిన కార్యకర్తను. బీజేపీ కోసం పదేళ్లుగా శ్రమిస్తున్నాను. పార్టీలో పదవులు కోరుకోవడం తప్పుకాదు. నేను పార్టీకి వ్యతిరేకంగా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలని తపిస్తున్నాను.

రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల ఆహార శాఖల మంత్రుల జాతీయ సమావేశాన్ని నిర్వహించనున్న కేంద్ర ఆహారం, ప్రజా పంపిణీ శాఖ

న్యూఢిల్లీ, జులై 4:రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాల ఆహార శాఖల మంత్రుల జాతీయ సమావేశాన్ని రేపు (2023 జూలై)న్యూ ఢిల్లీలో కేంద్ర ఆహారం, ప్రజా పంపిణీ శాఖ నిర్వహించనుంది. ఖరీఫ్ పంట కాలం (కేఎంఎస్) 2023-24 లో ముతక ధాన్యాల సేకరణ కోసం కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయడం, పీఎంజీకే ఏవై ని సమర్థంగా అమలు చేయడానికి అమలు చేయడానికి కేంద్రం అమలు చేస్తున్న చర్యలు లాంటి అంశాలు సదస్సులో చర్చకు రానున్నాయి. రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాలు అమలు చేస్తున్న ఉత్తమ విధానాలు, ఆహారం, పోషక భద్రత కల్పించడానికి అమలు చేయాల్సిన చర్యలు కూడా సదస్సులో చర్చకు వస్తాయి.

కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ, జౌళి శాఖ మంత్రి శ్రీ పీయూష్ గోయల్ సదస్సుకు అధ్యక్షత వహిస్తారు. కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ శాఖ సహాయ మంత్రులు శ్రీమతి సాధ్వి నిరంజన్ జ్యోతి, శ్రీ అశ్విని కుమార్ చౌబే రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ఆహార శాఖ మంత్రులు సమావేశంలో పాల్గొంటారు.

సదస్సులో చక్కెర-ఇథనాల్ పోర్టల్ ను శ్రీ పీయూష్ గోయల్ ప్రారంభిస్తారు. స్మార్ట్-పిడిఎస్ అమలు జరుగుతున్న తీరు, సరఫరా వ్యవస్థ, సేకరణ కేంద్రాల గ్రేడింగ్, చౌక ధరల దుకాణాల వ్యవస్థలో అమలు చేయనున్న మార్పులు లాంటి అంశాలపై సదస్సులో చర్చలు జరుపుతారు.

దేశంలో ఆహార, పోషకాహార భద్రతా వ్యవస్థలో మార్పులు తీసుకు రావడానికి జరుగుతున్న ప్రయత్నాలకు ఎదురవుతున్న సమస్యలు, సమస్యలు పరిష్కరించడానికి అమలు చేయాల్సిన చర్యలను సదస్సులో చర్చించి 2023-24 సంవత్సరానికి కార్యాచరణ ప్రణాళిక రూపకల్పన అంశంపై జాతీయ సదస్సు దృష్టి సారిస్తుంది.

దేశంలో పేదలు, బలహీన వర్గాలకు సకాలంలో తగిన మొత్తంలో ఆహార ధాన్యాలు సరఫరా చేయడం లక్ష్యంగా గత 9 సంవత్సరాల కాలంలో కేంద్ర ఆహారం, ప్రజా పంపిణీ శాఖ అనేక కార్యక్రమాలు అమలు చేసింది. 2023 జనవరి 1 నుంచి మంత్రిత్వ శాఖ అమలు చేస్తున్న ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన (పీఎంజీకేఏవై) ద్వారా అర్హత కలిగిన దాదాపు దాదాపు 80 కోట్ల మంది లబ్ధిదారులకు ఉచిత ఆహార ధాన్యాలను మంత్రిత్వ శాఖ సరఫరా చేసింది.

మంత్రిత్వ శాఖ అమలు చేసిన చర్యల వల్ల టిపిడిఎస్ వ్యవస్థ పటిష్టంగా అమలు జరుగుతోంది. వ్యవస్థను మరింత బలోపేతం చేసి మరింత పటిష్టంగా అమలు చేయడానికి నూతన విధానాలు అమలు చేయాలని మంత్రిత్వ శాఖ భావిస్తోంది. ఆహార, పోషకాహార భద్రతా వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి చర్యలు అమలు చేయాలని మంత్రిత్వ శాఖ నిర్ణయించింది.

సదస్సులో పాల్గొనే రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాల ఆహార శాఖల మంత్రులు, కార్యదర్శులు ఆహార, పౌరసరఫరాల రంగం అభివృద్ధికి అమలు చేయాల్సిన చర్యలు, ఈ అంశంపై సహకారం తదితర అంశాలపై సలహాలు, సూచనలు అందిస్తారు.

ముతక ధాన్యం/ చిరు ధాన్యాల సేకరణ, సేకరణ కేంద్రాల గ్రేడింగ్, పీఎంజీకేఏవై ను సమర్థవంతంగా అమలు చేయడం, స్మార్ట్-పిడిఎస్ అమలు జరుగుతున్న తీరు వంటి ప్రధాన అంశాలను సదస్సులో చర్చిస్తారు. సదస్సులో భాగంగా చక్కెర -ఇథనాల్ పోర్టల్ ప్రారంభోత్సవం, 9-సంవత్సరాల కాలంలో సాధించిన ప్రగతి పై రూపొందించిన కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తారు.

సదస్సులో పాల్గొనే మంత్రులు, కార్యదర్శులు, సీనియర్ అధికారుల నుంచి అండ్ సూచనలు, సలహాలు, చర్చకు వచ్చే ముఖ్యమైన అంశాల ఆధారంగా ఆహారం, ప్రజా పంపిణీ రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి చర్యలు రూపొందుతాయి.

(పిఐబి)

రాజకీయ పార్టీలు ఇకపై ఆన్‌లైన్‌లో ఆర్థిక ఖాతాలు సమర్పించవచ్చు

న్యూఢిల్లీ, జులై 4:దేశంలోని రాజకీయ పార్టీలు ఇకపై తమ ఆర్థిక ఖాతాల వివరాలను ఆన్‌లైన్‌లో దాఖలు చేయవచ్చు. ఇందుకోసం భారత కేంద్ర ఎన్నికల సంఘం (ఇసిఐ) వెబ్ పోర్టల్ (https://iems.eci.gov.in/) ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. దీనిద్వారా విరాళాల నివేదిక, తనిఖీ పూర్తయిన వార్షిక ఖాతా, ఎన్నికల వ్యయంపై నివేదిక రూపంలో సమర్పించవచ్చు. ప్రజాప్రాతినిధ్య చట్టం-1951తోపాటు ఎన్నికల సంఘం నిర్దిష్ట కాలావధిలో కొన్నేళ్లుగా జారీచేస్తూ వస్తున్న పారదర్శకత నియమాలకు అనుగుణంగా అన్ని రాజకీయ పార్టీలు తమ ఆర్థిక నివేదికలను ఎన్నికల సంఘం/రాష్ట్ర/కేంద్రపాలిత ప్రాంతాల ప్రధాన ఎన్నికల అధికారులకు ఎప్పటికప్పుడు సమర్పించడం తప్పనిసరి.

ఈ నేపథ్యంలో దీనికి సంబంధించి 'ఇసిఐ' ఇటీవల అన్ని రాజకీయ పార్టీలకూ లేఖ రాసింది. ప్రత్యక్ష నివేదికల దాఖలులోగల ఇబ్బందులను తొలగించడం ద్వారా పార్టీలకు తగిన వెసులుబాటు కల్పించడం, ఆర్థిక నివేదికలను సూచించిన/ప్రామాణిక స్వరూపంలో సకాలంలో దాఖలు చేసేలా చూడటం లక్ష్యాలుగా ఆన్‌లైన్ దాఖలుపై నిర్ణయం తీసుకున్నట్లు ఆ లేఖలో వివరించింది. రాజకీయ పార్టీల సమాచారం ఆన్‌లైన్ లభ్యత వల్ల నిబంధనలకు కట్టుబాటు, పారదర్శకత స్థాయిని పెంచుతుందని కమిషన్ భావిస్తోంది. ఈ నిర్ణయం వెనుక రాజకీయ పార్టీలకుగల కీలక స్థానాన్ని తన లేఖలో ప్రముఖంగా ప్రస్తావించింది. ఎన్నికల ప్రక్రియలలో- ముఖ్యంగా ఆర్థిక వివరాల వెల్లడి ద్వారా ప్రజాస్వామ్య కర్తవ్య నిర్వహణ, పారదర్శకత సూత్రాలకు కట్టుబాటు వాటి బాధ్యతలని గుర్తుచేసింది.

కొత్తగా ఏర్పాటయ్యే ఆన్‌లైన్ పోర్టల్‌ద్వారా నమోదిత మొబైల్ నంబరుకు సందేశాలతోపాటు రాజకీయ పార్టీల అధీకృత ప్రతినిధుల నమోదిత ఇమెయిల్ చిరునామాలకు కమిషన్ అప్రమత్తత సందేశాలను పంపే సదుపాయం కూడా ఉంది. తద్వారా నిబంధనల మేరకు నిర్ణీత గడువులో ఖాతాల సమర్పణ కచ్చితంగా పూర్తయ్యేందుకు ఇది తోడ్పడుతుంది. దీనికి సంబంధించి ఆన్‌లైన్ మాడ్యూల్, ఆన్‌లైన్‌లో నివేదికల దాఖలు విధానాన్ని వివరిస్తూ రేఖాచిత్రాలతో కూడిన సమగ్ర మార్గదర్శక కరదీపికను, తరచూ తలెత్తే సందేహాలకు సమాధానాలను కూడా కమిషన్ అన్ని రాజకీయ పార్టీలకూ పంపింది. ఆర్థిక ఖాతాల ఆన్‌లైన్ దాఖలుపై మరింత మార్గదర్శకత్వం దిశగా వివిధ రాజకీయ పార్టీలు ఎంపికచేసే సభ్యులకు శిక్షణ కార్యక్రమాలను కూడా నిర్వహిస్తుంది.

ఒకవేళ ఆన్‌లైన్ విధానంలో ఆర్థిక నివేదిక దాఖలుకు విముఖత చూపే రాజకీయ పార్టీలు అందుకుగల హేతుబద్ధ కారణాలను లిఖితపూర్వకంగా కమిషన్‌కు తెలపాలి. తదనుగుణంగా నిర్దేశిత స్వరూపంలో సీడీలు/పెన్‌డ్రైవ్‌సహా హార్డ్ కాపీల ద్వారా నివేదికల దాఖలు విధానాన్ని కొనసాగించవచ్చు. ఆయా పార్టీలు పంపిన లిఖితపూర్వక వివరణతోపాటు వాటి ఆర్థిక ఖాతాల నివేదికలను కమిషన్ ఆన్‌లైన్‌లో ప్రచురిస్తుంది. (పిఐబి)

కీలక పదవి వస్తుండటంతో స్పీడ్ పెంచిన ఈటల రాజేందర్

హైదరాబాద్ జూలై4 (ఎక్స్ ప్రెస్ న్యూస్); రెండ్రోజుల కిందట వరకూ అంత యాక్టివ్‌గా లేని ఈటల రాజేందర్ కీలక పదవి వస్తుండటంతో స్పీడ్ పెంచారు. రాష్ట్ర ఎన్నికల కమిటీ చైర్మన్ పదవిని కేంద్ర అధినాయకత్వం కట్టబెట్టే అవకాశాలు మెండుగా ఉన్నాయి. బండి సంజయ్, కిషన్ రెడ్డితో పాటు ఈటలకు కూడా పదవి ప్రకటించే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ప్రకటన ఎప్పుడొస్తుందా అని తెలంగాణ బీజేపీ శ్రేణులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నా క్రమం లో కేసీఆర్ సర్కార్‌పై కొట్లాడటానికి అంకుటిత దీక్షతో బీజేపీ సిద్ధంగా ఉంది' అని ఈటల రాజేందర్ వ్యాఖ్యానించారు.ముఖ్యమంత్రి కేసీఆర్ మాటలకు చేతలకు పోలిక లేదు. తెలంగాణ యువకులు, విద్యార్థులు ఈ ముఖ్యమంత్రి మాకొద్దు అని అంటున్నారు. ఈసారి ఆరునూరైనా కేసీఆర్‌ను ఓడించి తీరుతాం. దెబ్బ కొడితే దిమ్మతిరగాలి. హుజురాబాద్‌లో ఎలాంటి తీర్పునిచ్చిందో తెలంగాణలో అలాంటి తీర్పు వస్తుంది. తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో కేసీఆర్‌ను మట్టిలో కలిపేస్తారు. ఆ పార్టీతో జతకడితే వారి పనిపోయినట్లే. ఈ మూడేళ్లలో ఎక్కడ ఎన్నికలు జరిగినా బీజేపీనే గెలిచింది. దుబ్బాక, హుజురాబాద్‌లలో కాంగ్రెస్‌కు డిపాజిట్ పోయింది. బీఆర్ఎస్ పార్టీని, జిత్తుల మారి కేసీఆర్‌ను ఇంటికి పంపే సత్తా బీజేపీకి మాత్రమే ఉంది. దేశంలో రైతులను ఆదుకునే సర్కార్ కేసీఆర్ సర్కార్ అని ఇతర రాష్ట్రాలతో మాట్లాడిండు. తెలంగాణలో రబీలో నోటీకాడి పంట వానలకు నేలపాలు అయింది. 10 వేలు ఇస్తానని ఐదు పైసలు కూడా ఇవ్వలేదు. పంజాబ్, మహారాష్ట్ర రైతులకు తెలంగాణ డబ్బులు ఇచ్చారు. తెలంగాణలో కౌలు రైతులు చనిపోతే రూ. 5 లక్షలు ఇచ్చే దమ్ముందా..?. బీజేపీ అధికారంలోకి వస్తే కౌలు రైతులు చనిపోతే రూ. 5 లక్షలు ఇస్తాం' అని ఈటల హామీ ఇచ్చారు.

నిరుద్యోగుల్లారా రండి..!

'సీఎం కేసీఆర్ మాటలు కోటలు దాటుతాయి.. చేతలు గడప దాటలే. తెలంగాణ నిరుద్యోగుల్లారా కేసీఆర్‌పై ప్రతీకారం తీర్చుకునే సమయం ఆసన్నమైంది. యాఖూఅ లో ప్రభుత్వ పెద్దల అందదండలతో పేపర్లు లీకేజీ అయిందని విచారణలో తేలినా చర్యలు తీసుకోలేదు. తెలంగాణ రాష్ట్రంలో 200 మందికి ఒకటి చొప్పున బెల్టుషాపు ఉంది. లిక్కర్ ద్వారా రూ. 45 వేల కోట్ల ఆదాయం వస్తుంది. సంక్షేమ పథకాలన్నీటికీ ఇస్తే రూ 25 వేల కోట్లు కావు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరిట దావత్‌లు చేసిండ్రు. సీఎం కేసీఆర్‌ను ఓడగొట్టేందుకు ఆత్మగౌరవం సిద్ధంగా ఉంది. ప్రజా క్షేత్రంలో కేసీఆర్ అంతు చూస్తాం అని ఈటెల పేర్కొన్నారు.

ఆహ్వానము
జివిఆర్ కల్చరల్ ఫౌండేషన్
GVR CULTURAL FOUNDATION
డా॥ ఓలేటి పార్వతీశం గారికి
జ్ఞానపీఠ పురస్కార స్వీకర్త డా॥ రావూరి భరద్వాజ
స్మారక సాహితీ పురస్కారం మరియు
శ్రీమతి పరిమళా సోమేశ్వర్ గారికి శ్రీమతి రావూరి కాంతమ్మ
స్మారక సాహితీ సేవా పురస్కార ప్రదానం
పురస్కార స్వీకర్తలు
డా॥ ఓలేటి పార్వతీశం
సాహిత్యం
శ్రీమతి పరిమళా సోమేశ్వర్
సాహిత్యం
ముఖ్య అతిథి : డా॥ కె.వి. రమణ, ఐ.ఎ.ఎస్.(ర), తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు
సభాధ్యక్షులు : శ్రీ అలపర్తి రామకృష్ణ, కథ, నవలా రచయిత
సభాప్రారంభం : శ్రీ శ్రీధర, కథ, నవలా రచయిత
ఆత్మీయ అతిథి : శ్రీ బొప్పన నరసింహా రావు, అధ్యక్ష

ఐ ఏ ఆర్. ఐ లో అంతర్జాతీయ హాస్టల్ - మధుమాస్‌ను ప్రారంభించిన కేంద్ర వ్యవసాయ మరియు రైతు సంక్షేమ శాఖ మంత్రి శ్రీ నరేంద్ర సింగ్ తోమర్

న్యూఢిల్లీ, జులై 4:గురు పూర్ణిమ శుభ సందర్భంగా, ఆధునిక సౌకర్యాలతో కూడిన అంతర్జాతీయ హాస్టల్ 'మధుమాస్'ని కేంద్ర వ్యవసాయ మరియు రైతు సంక్షేమ శాఖ మంత్రి శ్రీ నరేంద్ర సింగ్ తోమర్ ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి శ్రీ కైలాష్ చౌదరి మరియు డైరెక్టర్ జనరల్ మరియు సెక్రటరీ డా. హిమాన్షు పాఠక్ పాల్గొన్నారు.

కేంద్ర వ్యవసాయం మరియు రైతు సంక్షేమ శాఖ మంత్రి శ్రీ నరేంద్ర సింగ్ తోమర్ పరిశోధన, విద్య మరియు బోధనలో గణనీయమైన కృషి చేస్తున్నందుకు ఐకార్ -ఐ ఏ ఆర్. ఐ బృందాన్ని అభినందించారు. దేశం ఆహార భద్రతను సాధించడంలో ఐఎఆర్ఐ అందిస్తున్న సహకారాన్ని ప్రపంచం మొత్తం గౌరవిస్తోందని అన్నారు. అంతర్జాతీయ విద్య మరియు పెరుగుతున్న విద్యార్థుల నమోదు రేటును దృష్టిలో ఉంచుకుని, భారత ప్రభుత్వ విలువైన సహాయంతో ఉన్నత నాణ్యత సౌకర్యాలు మరియు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యార్థి-కేంద్రీకృత హాస్టళ్లు సంస్థ నిర్మిస్తున్నది. అన్ని ఆధునిక సౌకర్యాలతో కూడిన "మధుమాస్" ఇంటర్నేషనల్ హాస్టల్‌ను ప్రారంభించిన సందర్భంగా ఆయన అందరినీ అభినందించారు. అమృత్ కాల్‌లో, వ్యవసాయ రంగంలో ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్య మరియు పరిశోధనలతో ప్రపంచ స్థాయి యూనివర్సిటీగా తీర్చిదిద్దేందుకు ఇన్‌స్టిట్యూట్ ముందుకు రావాలని, ఈ కలను సాకారం చేసేందుకు ఈ ఇంటర్నేషనల్ హాస్టల్ సముచిత ముందడుగు అవుతుందన్నారు. వ్యవసాయం ఎదుర్కొంటున్న వాతావరణ మార్పు, పెరుగుతున్న ఆహార డిమాండ్‌తో సహా సవాళ్ల వల్ల శాస్త్రవేత్తలపై పెరిగిన బాధ్యతలను ఆయన గుర్తు చేశారు, అయితే ఈ సమస్యలను పరిష్కరించడంలో ఐఎఆర్ఐ విజయవంతమవుతుందని తన నమ్మకాన్ని కూడా ఆయన వ్యక్తం చేశారు.

కేంద్ర వ్యవసాయ మరియు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి శ్రీ కైలాష్ చౌదరి తన ప్రసంగంలో ఐఎఆర్ఐ అంతర్జాతీయ ప్రమాణాలతో బహుళ అంశాల విశ్వవిద్యాలయంగా అభివృద్ధి చెందడానికి సహాయపడే అంతర్జాతీయ హాస్టల్ నిర్మాణం పట్ల తన సంతోషాన్ని వ్యక్తం చేశారు.

భారతదేశం యొక్క ఆహారం మరియు పోషక భద్రత యొక్క సాకారానికి దోహదపడిన ఇన్స్టిట్యూట్ అభివృద్ధి చేసిన అధునాతన పంట రకాలు మరియు సాంకేతికతలను ప్రస్తావించడం ద్వారా సంస్థ యొక్క సహకారాన్ని ఆయన ప్రశంసించారు. బీ. ఎస్ సీ సహా 4 సబ్జెక్టులలో యూ జీ ప్రోగ్రామ్‌లను ప్రారంభించినందుకు ఐఎఆర్ఐ డైరెక్టర్‌ను ఆయన అభినందించారు. (వ్యవసాయం), బి.టెక్. (అగ్రికల్చర్ ఇంజినీరింగ్), బి.టెక్. (బయోటెక్నాలజీ), మరియు బీ. ఎస్ సీ . (కమ్యూనిటీ సైన్స్) లో 158 జాతీయ స్థాయి విద్యార్థులు నమోదు చేసుకున్నారు. నాణ్యమైన మానవశక్తిని పెంపొందించేందుకు ఉన్నత విద్య దోహదపడుతుందని, అదే సమయంలో యువ విద్యార్థుల ఉనికి క్యాంపస్‌ను మరింత చైతన్యవంతం చేస్తుందని అన్నారు. ఇన్‌స్టిట్యూట్‌లో ప్రవేశం పొందిన విద్యార్థులు కొత్త మెళకువలను నేర్చుకుని, ఆహార ఉత్పత్తి మరియు ఉత్పాదకతను మెరుగుపరిచేందుకు వారి స్వంత గ్రామాల్లో వాటిని అమలు చేయాలని ఆయన అన్నారు.

హాస్టల్ 504 మంది విద్యార్థులకు వసతి కల్పిస్తుంది మరియు 400 సింగిల్ బెడ్ రూమ్‌లు, బాత్రూమ్ మరియు వంటగదితో 56 ఒకే పడకల గదులు; మరియు 48 కుటుంబ అపార్ట్‌మెంట్‌లు వున్నాయి. హాస్టల్ కాంప్లెక్స్‌లో ఫుడ్ కోర్ట్, వ్యాయామశాల, రెస్టారెంట్, సోలార్ ఎనర్జీ సిస్టమ్, రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ సిస్టమ్, జనరేటర్ బేస్ పవర్ బ్యాకప్, వై-ఫై నెట్‌వర్క్, ఆర్. ఓ. మొదలైనవి ఉన్నాయి.

డాక్టర్ హిమాన్షు పాఠక్ తన స్వాగత ప్రసంగంలో నూతన విద్యా విధానం -2020 అమలులో ఐకార్ పాత్రను, భారతదేశంలో వ్యవసాయ పరిశోధన, విద్య మరియు విస్తరణను బలోపేతం చేయడంలో ఐఎఆర్ఐ యొక్క అద్భుతమైన సహకారాన్ని హైలైట్ చేశారు. దేశంలో వ్యవసాయాభివృద్ధిలో వివిధ కోణాల్లో ఐఎఆర్ఐ సహకారం అద్భుతంగా ఉందని ఆయన చెప్పారు. ఐఎఆర్ఐ పూర్వ విద్యార్థులు అంతర్జాతీయ సంస్థలలో అనేక గౌరవనీయమైన స్థానాలతో పాటు వరల్డ్ ఫుడ్ ప్రైజ్ అలాగే పద్మ అవార్డులు వంటి ప్రతిష్టాత్మక అవార్డులతో సత్కరించబడ్డారు. ఐఎఆర్ఐ మెరుగైన వంగడరకాలు మరియు సాంకేతికతలను అభివృద్ధి చేయడం ద్వారా ఆహార భద్రతలో గణనీయమైన కృషి చేసింది, బాస్మతి, వరి రకాలు 90 శాతానికి పైగా ఎగుమతి అవుతున్నాయి గోధుమ రకాలు భారతదేశంలో 50% కంటే ఎక్కువ గోధుమ ఉత్పత్తి అవుతున్నాయి.

చివరగా, ఐకార్-ఐఎఆర్ఐ, న్యూ ఢిల్లీ డైరెక్టర్ డాక్టర్ ఏ. కె. సింగ్ అధికారికంగా ధన్యవాదాలను ప్రతిపాదించారు. ఇలాంటి సౌకర్యాలతో విదేశీ, ప్రవాస విద్యార్థులను ఆకర్షించవచ్చని ఆయన హైలైట్ చేశారు. కేంద్ర మంత్రి, కేంద్ర మంత్రి, సెక్రటరీ డేర్ డ డిజి-ఐసిఎఆర్ మరియు ఇతర ప్రముఖులు హాస్టల్ ఆవరణలో మొక్కలు నాటారు మరియు హాస్టల్ సౌకర్యాలను సందర్శించారు.

ఎస్టీ జాబితా కోసం వడ్డెర పోరాడాలి

-వడ్డెర సంఘం అధ్యక్షులు కొమ్మర గణేష్ పిలుపు

హైదరాబాద్ జూలై 4 (ఎక్స్ ప్రెస్ న్యూస్) .బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల రామకృష్ణ జన్మదిన వేడుకలు శ్రీ వెంకటేశ్వర వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్డెర సంఘం అధ్యక్షులు కొమ్మర గణేష్ మాట్లాడుతూ విద్య, రాజకీయ, ఉద్యోగ రంగాలలో వెనుకబడిన వడ్డెరలు కలిసికట్టుగా ఐక్యమత్యంతో ఎస్టీ జాబితా కోసం పోరాడాలని పిలుపు నిచ్చారు.త్వరలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం అధ్యక్షులు కొమ్మర గణేష్, ప్రధాన కార్యదర్శి శంకర్, మాజీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్, గుంజరాజు, కొమ్మెర బాబు, వేముల రమేష్ ,కొమ్మిరి రాములు, సంఘం సభ్యులు కొమ్మరియాదయ్య,నరసింహ, రవి, మహేష్, వేణు, కిష్టయ్య, గబ్బర్, సురేష్, పలువురు యువ నాయకులు పాల్గొయినారు.

రెగ్యులర్ షెడ్యూల్ ప్రకటించకపోతే నిరాహార దీక్ష: కోడి కత్తి శ్రీనివాస్

విజయవాడ జూలై 4 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: కోడికత్తి కేసులో విజయవాడ ఎన్ఐఏ కోర్టులో మంగళవారం విచారణ జరిగింది. ఈ కేసును ఈ నెల 11కు ఎన్ఐఏ న్యాయమూర్తి వాయిదా వేశారు. కేసు విచారణ అనంతరం కోడికత్తి కేసు నిందితుడు శ్రీను తరుపు న్యాయవాది అబ్దుల్ సలీం మీడియాతో మాట్లాడుతూ.. ఈ కేసులో ఐదు సంవత్సరాల నుంచి శ్రీనివాస్ జైల్లోనే మగ్గుతున్నాడన్నారు. ఈ నెల 11 వరకు తనకు కోర్టు రెగ్యులర్ షెడ్యూల్‌ను ప్రకటించాలన్నారు.

రెగ్యులర్ షెడ్యూల్ ప్రకటించకపోతే నిందితుడు శ్రీనివాస్ నిరాహార దీక్ష చేస్తానంటున్నాడని వెల్లడించారు. విశాఖపట్నం ఎయిర్‌పోర్టులో ఘటన జరిగిన సమయంలో ఎయిర్‌పోర్ట్ అథారిటీ అధికారులు, వైసీపీ వాళ్ళు అక్కడ ఉన్నారని శ్రీనివాస్ అంటున్నాడన్నారు. తనకు రెగ్యులర్ షెడ్యూల్ ఎందుకు ప్రకటించడం లేదని ప్రశ్నిస్తున్నాడని తెలిపారు. స్పీడ్ ట్రైల్ జరిపించాలంటూ శ్రీనివాస్ కోర్టును అభ్యర్థిస్తున్నాడని అబ్దుల్ సలీం వెల్లడించారు.

దొడ్డి కొమరయ్య పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శం.. చీఫ్ విప్ వినయ్ భాస్కర్

వరంగల్, జులై 4:తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శమని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. మంగళవారం దొడ్డి కొమురయ్య 77వ వర్ధంతి సందర్భంగా హనుమకొండలోని సమీకృత జిల్లా అధికారుల కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ లు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో తెలంగాణ పోరాట యోధులను స్మరించుకునేందుకు సమావేశ హాల్ కూడా ఇవ్వకుండా ఇబ్బంది పెట్టారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మహనీయుల చరిత్రను భవిష్యత్తు తరాలకు తెలిసేలా ప్రభుత్వమే అధికారికంగా జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.

తెలంగాణ ఉద్యమంలో పోరాడుతున్న తమను చూసి అనేకమంది తెలంగాణ వస్తే ఏమొస్తుంది అంటూ హేళన చేస్తూ నవ్వేవారు.. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే అన్ని వర్గాల సంక్షేమంతో పాటు అభివృద్ధి జరుగుతుందని నిరూపించామన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళల పేరిట అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చారన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలోనూ దొడ్డి కొమరయ్య పోరాట స్ఫూర్తి గురించి ఆనాటి ఉద్యమకారుడు, నేటి ముఖ్యమంత్రి కేసీఆర్ అనేకసార్లు ప్రస్తావించేవారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ పీడీ శ్రీనివాస్ కుమార్, బీసీ సంక్షేమ అధికారి రాంరెడ్డి టీఎస్జీవో జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్రావు, దొడ్డి కొమరయ్య ఫౌండేషన్ సభ్యులు, వివిధ కుల సంఘాల నాయకులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ కు 60కి.మీల వరకు రియలేస్టేట్స్ డమాల్..

హైదరాబాద్ జూలై 4 (ఎక్స్ ప్రెస్ న్యూస్);హైదరాబాద్ నగరంతో పాటు నగరం చుట్టూ 60 కిలోమీటర్ల మేరకు రియలేస్టేట్స్ దందా తిరోగమన దిశలో పయనిస్తుంది. ప్లాట్ల ధరలు నేలచూపులు చూస్తున్నాయి. తాజాగా హెచ్ఎండీఏ నిర్వహించిన వేలంలో వచ్చిన స్పందన ఇందుకు నిదర్శనంగా మారింది. హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో ప్లాట్లకు ఈవేలం నిర్వహిస్తే ఇంతకు ముందు హైదరాబాద్ మొత్తంలో హెచ్ఎండీఏ స్థలాలను విక్రయానికి పెడితే కొనేందుకు హైదరాబాదీలే కాకుండా దేశ, విదేశాలకు చెందినవారు పోటీ పడేవారు. కానీ ఇది 4 నెలల క్రితం వరకు ఉన్న పరిస్థితి! ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. రెట్టింపు ధరలు చెల్లించడం మాట అటుంచితే కనీసం కొనుగోలు చేయడానికీ ఎవరూ ముందుకు రావడంలేదు. దీంతో హెచ్ఎండీఏ అధికారులు పునరాలోచనలో పడ్డారు. 111జీవో తొలగింపు నిర్ణయం వల్ల ఇప్పటికే ఐటీ కారిడార్‌లో ప్లాట్ల కొనుగోళ్లలో మందగమనం సాగుతోంది. రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రియల్ ఎస్టేట్ మార్కెట్లో కొనుగోళ్ల మందగమనం ఉంటుందని పలువురునిపుణులు చెబుతున్నారు.

లేఅవుట్ల అభివృద్ధితోపాటు ఉన్నత ప్రమాణాలతో మౌలిక సదుపాయాలను కల్పించడంతో హెచ్ఎండీఏ స్థలాల కొనుగోలుకు అందరూ ఆసక్తి చూపారు. హెచ్ఎండీఏ వద్ద కొనే స్థలాలకు ఎలాంటి వివాదాలు లేకుండా క్లియర్ టైటిల్ కావడంతో పెట్టుబడికి భరోసా ఉంటుందని భావించారు. దాంతో ఉప్పల్ భగాయత్, కోకాపేట, బాచుపల్లి, బహదూర్‌పల్లి, మేడిపల్లి, తుర్కయాంజల్, తొర్రూర్, కుర్మల్‌గూడతోపాటు బండ్లగూడ, పోచారం అపార్ట్‌మెంట్లలోని ప్లాట్లను కొనుగోలు చేయడానికి చాలా మంది పోటీపడ్డారు. కానీ 4 నెలల నుంచి హెచ్ఎండీఏ ఈవేలం వేసిన బాచుపల్లి గానీ, మేడిపల్లిలోగానీ ప్లాట్లలో ఆశించిన స్థాయిలో ధరలు పలుకలేదు. 6 నెలల్లోనేఈ రెండు ప్రాంతాల్లో పెద్ద ఎత్తున తేడా వచ్చింది. సగటున చదరపు గజం విలువ సగానికి పడిపోయింది. ఏదీ పరిస్థితి జనగాం,యాదగిరి గుట్ట, భువనగిరి, చౌటుప్పల్, చిట్యాల్ తదితర ప్రాంతాల్లో విక్రయానికి పెట్టిన కొన్ని ప్లాట్లు అమ్ముడుపోలేదు. మూడు రోజుల క్రితం ఈవేలం జరిగిన ఉప్పల్ భగాయత్‌లో 63 ప్లాట్లను అమ్మకానికి పెడితే 25మాత్రమే అమ్ముడుపోయాయి. మిగతా ప్లాట్లకు కనీసం బిడ్ కూడా దాఖలు కాలేదు.

ప్రైవేటు లేఅవుట్లలోనూ క్రయవిక్రయాలు తగ్గుముఖం పట్టినట్టు తెలుస్తోంది. 2021 డిసెంబరు 2న ఉప్పల్ భగాయత్‌లో ప్లాట్లను వేలం వేస్తే కొనుగోలుదారులు పోటీపడ్డారు. చదరపు గజం గరిష్ఠంగా రూ.1.01 లక్షలకు కొనేందుకు ముందుకొచ్చారు. కొవిడ్‌కు ముందు ఉప్పల్ భగాయత్‌లో చదరపు గజం నగటు ధర రూ.53వేలు ఉండగా ఆ తర్వాత చదరపు గజం నగటున రూ.71వేలుగా నిర్ధారణ అయింది. కాగా ఇటీవల హెచ్ఎండీఏ 63 ప్లాట్లను విక్రయానికి పెట్టింది. చదరపు గజం అత్యధికంగా లక్ష దాటుతుందని భావిస్తే కేవలం రూ.53,500కు ఖరారైంది. ఉప్పల్ భగాయత్‌లో అమ్ముడుపోయిన 25 ప్లాట్లతో చదరపు గజం నగటు ధర కేవలం రూ.38వేలుగా నిర్ణయమైంది. ఇక 111జీఓను ఎత్తివేయాలన్న నిర్ణయం తర్వాత హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్లో కొంత స్తబ్ధత ఏర్పడింది. యాదగిరి గుట్ట బీబీనగర్, జనగాం ప్రాంతాల్లో ప్రకటించిన దరకంటే సగం వచ్చినా తీసివేయల్సిరియల్టర్లు ముందుకు వస్తున్నారు, ఐనా కొనే వారు లేకపోవడం తో బెంబేలెత్తిపోతున్నారు. ఐటీ కారిడార్‌లోని కోకాపేట, పుప్పాలగూడ, నానక్‌రాంగూడ, నార్సింగి తదితర ప్రాంతాల్లో చదరపు గజానికి లక్షల్లో పెట్టి కొనుగోలు చేస్తే ఆ స్థాయిలో విక్రయించేందుకు ముస్తుందు అవకాశాలపై ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరో ఆరు నెల్లల్లో ఎన్నికలు జరిగి కొత్త ప్రభుత్వం పై రియల్టర్లు గంపెడు ఆశలు పెట్టుకొని చూస్తున్నారు.

కార్పోరేట్ విద్యాసంస్థలపై కూడా చర్యలు తీసుకోవాలి

-కలెక్టరేట్ ముట్టడికి ఏబీవీపీ యత్నం.. పరిస్థితి ఉద్రిక్తం

హైదరాబాద్ జూలై 4 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: నగరంలోని కలెక్టరేట్ వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మంగళవారం ఉదయం కలెక్టరేట్ ముట్టడికి ఏబీవీపీ యత్నించింది. విద్యా సమస్యలపై ఆందోళనకు దిగిన ఏబీవీపీ కలెక్టరేట్ వద్ద నిరసనకు దిగింది. ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్‌షిప్ వెంటనే చెల్లించాలని ఏబీవీపీ నేతలు డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. అధిక ఫీజులు వసూల్ చేస్తున్న కార్పోరేట్ విద్యాసంస్థలపై కూడా చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ నేతలు డిమాండ్ చేశారు. కలెక్టరేట్ వద్ద పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు రంగప్రవేశం చేసి ఏబీవీపీ కార్యకర్తలను అడ్డుకున్నారు. కలెక్టరేట్‌లోకి వెళ్లనీయడంతో అడ్డుకోవడంతో ఏబీవీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.అటు.. సంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట ఏబీవీపీ ధర్నాకు దిగింది. ప్రభుత్వ స్కూళ్లలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని.. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయంబర్స్ మెంట్ విడుదల చేయాలంటూ డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో భారీగా విద్యార్థులు పాల్గొన్నారు.

యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యం.. బోధన్ ఎమ్మెల్యే

నిజామాబాద్, జులై 4:నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గం ఆచన్ పల్లి ఇందూర్ పాఠశాలలో బోధన్ ఎమ్మెల్యే షకీల్ జాబ్ మేళా కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలను కల్పించడమే తన లక్ష్యమని బోధన్ ఎమ్మెల్యే అన్నారు. తెలంగాణలో తెరాస ప్రభుత్వం వచ్చినటువంటి రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. బోధన్ నియోజకవర్గంలోని ప్రతి యువకునికి ఉద్యోగ అవకాశాలను కల్పిస్తామని ఎన్నో ప్రైవేట్ కంపెనీలతో తాను మాట్లాడానని, సుమారు 1000 కంపెనీల వారు ఉద్యోగాలు కల్పించేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు.

ఉద్యోగ మేళాకు ఏర్పాట్లను తమ పాఠశాల చేసిన ఇందూరు పాఠశాల కరస్పాండెంట్ కొడాలి కిషోర్ ను అభినందించారు. ప్రస్తుతం సుమారు 2000 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. ఆగస్టు నెలలో మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని బోధనలు ఏర్పాటు చేసి సుమారు పదివేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించే ప్రయత్నం చేయనున్నట్లు ఎమ్మెల్యే షకీల్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రవీందర్ యాదవ్, బోధన్ మార్కెట్ కమిటీ అధ్యక్షులు వెంకటేశ్వర దేశాయ్, జిల్లా సహకార బ్యాంక్ డైరెక్టర్ శరత్, పలువార్డుల కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, పలువురు పాల్గొన్నారు.

మరణంలోనూ వీడని బంధం -రోడ్డు ప్రమాదంలో దంపతుల మరణం ..

తిరుపతి, జులై 4:? వెదురుకుప్పం మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో దంపతుల మృతి చెందారు. బైక్ పై వెళుతుండగా ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొంది.. దీంతో బైక్ పై ప్రయాణిస్తున్న వారు స్పాట్ లోనే మృతి చెందారు.. మృతులు వెదురుకుప్పం మండలం బలిజ మొండివెంగనపల్లెకు చెందిన వారిగా గుర్తించారు? చాలా ఏళ్ల క్రితం తిరుపతిలో స్థిరపడ్డారు. మృతుడు పోటుగారి బాబు టీటీడీ ఉద్యోగి కాగా, భార్య హేమలత గృహిణి.. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు..

ఏపీ బీజేపీ అధ్యక్షుడిగా సోము వీర్రాజు అవుట్

-తొలగిస్తున్నట్టు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా స్వయంగా ఆయనకే ఫోన్ చేసి షాక్

అమరావతి జూలై 4 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); ఏపీ బీజేపీ అధ్యక్షుడిగా సోము వీర్రాజును తొలగిస్తున్నట్టు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా స్వయంగా ఆయనకే ఫోన్ చేసి చెప్పి షాక్ ఇచ్చారు. కొద్దిసేపటి క్రితం సోము వీర్రాజుకు జేపీ నడ్డా ఫోన్ చేశారు. 'మీ టర్మ్ అయిపోయింది.. మిమ్మల్ని తప్పిస్తున్నాం.. రాజీనామా చేయాలి' అని సూచించారు. బీజేపీ కార్యాలయంలో అల్లూరి సీతా రామ రాజు జయంతి కార్యక్రమాన్ని సోము వీర్రాజు నిర్వహించిన కాసేపటికే ఈ షాకింగ్ న్యూస్ ఆయన వినాల్సి వచ్చింది. ఏపీలో ఇటీవలి కాలంలో ఆయనపై కొందరు బీజేపీ నేతలు ఆగ్రహంతో ఉన్నారు. అదీ చాలదన్నట్టు కన్నా లక్ష్మీనారాయణ పార్టీని వీడటానికి కూడా కారణం సోమూ వీర్రాజేనన్న టాక్ నడిచింది. ఈ క్రమంలోనే అధ్యక్షుడి మార్పు అవశ్యకమని అధిష్ఠానం భావించినట్టు తెలుస్తోంది. ఇక ఏపీ బీజేపీ అధ్యక్షుడి రేసులో సత్యకుమార్, సుజనా చౌదరి పేర్లు వినిపిస్తున్నాయి.కాగా ఇటీవలి కాలంలో మన ఫోకస్ అంతా ఎంతసేపూ తెలంగాణ మీదే ఉంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలాగే ఉన్నాయి. అధిష్ఠానం నుంచి బండి సంజయ్‌కు కాల్ రావడం.. ఆయన హుటాహుటిన నిన్న హస్తినకు బయలుదేరి వెళ్లడం చకచకా జరిగిఎ ాయాయి. పైగా ఆయనను తెలంగాణ బీజేపీ చీఫ్ పదవి నుంచి తప్పించి దానిని కేంద్ర మంత్రికి కిషన్ రెడ్డికి కట్టబెడతారంటూ గత కొంతకాలంగా టాక్ నడుస్తోంది. ఈ క్రమంలోనే తెలంగాణ హాట్ టాపిక్‌గా మారింది. ఇప్పుడు సోము వీర్రాజు తొలగింపుతో ఏపీ చర్చనీయాంశంగా మారింది

కిషన్ తో కలసి పని చేస్తా- ఈటల రాజేందర్

హైదరాబాద్, జులై 4:బీజేపీ జాతీయ నాయకత్వం తనకు అప్పగించిన నూతన బాధ్యతలను సంపూర్ణంగా, చిత్తశుద్ధితో నిర్వహిస్తానని తెలంగాణ బీజేపీ ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటెల తెలిపారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన అధిష్ఠానానికి కృతజ్ఞతలు చెప్పారు? బీజేపీ వ్యవస్థాగత మార్పుల్లో భాగంగా తెలంగాణ బీజేపీలోనూ నూతన నియామకాలు జరిగాయి. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, తెలంగాణ బీజేపీ ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ గా ఈటల రాజేందర్ నియమితులయ్యారు. దీనిపై ఆయన స్పందిస్తూ, రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, తెలంగాణ అంతరంగం, సమస్యలు తెలిసిన వాడిని కేసీఆర్ బలం, బలహీనతలు తెలిసిన వాడిని అని ఈటల స్పష్టం చేశారు. తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు కిషన్ రెడ్డితో కలిసి పనిచేస్తానని చెప్పారు. కిషన్ రెడ్డి ఎంతో అనుభవం ఉన్న వ్యక్తి అని ప్రశంసించారు. ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పుడు బీజేపీ చీఫ్ గా వ్యవహరించారని గుర్తు చేశారు.

అల్లూరి సీతారామరాజు స్ఫూర్తి ని ఆదర్శంగా తీసుకోవాలి

- శివసేన పార్టీ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి ఏ.సుదర్శన్

హైదరాబాద్ జూలై 4 (ఎక్స్ ప్రెస్ న్యూస్);అల్లూరి సీతారామరాజు 125 వ జయంతి మహనీయుడుకు శివసేన పార్టీ ఆద్వర్యం లో ట్యాంక్ బండ్ పైన అల్లూరి సీతారామరాజు గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శివసేన పార్టీ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి ఏ.సుదర్శన్ మాట్లాడుతూ నేటి యువత అల్లూరి సీతారామరాజు ని ఆదర్శంగా తీసుకొని దేశం కోసం ధర్మం కోసం సేవ చేయాలని పిలుపు నిచారు. మనిషి పుట్టడం గొప్ప కాదు పది మంది కి మంచి పనులు చేయాలని అన్నారు. మహనీయుడి జయంతి ని ప్రతి ఒక్కరూ జరుపుకోవాలని యువత ను ఒక మంచి మార్గంలో పెట్టాలని తద్వారా దేశాని కి సేవ చేయడానికి ఉపయోగఎ డుతుందన్నారు. చాలామంది యువకులు వివిధ పార్టీల నాయకులు శ్రీ అల్లూరి సీతారామరాజుని విస్మరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. అతి చిన్న వయసులోనే భారత దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన గొప్ప వీరుడు అల్లూరి అని కొనియాడారు.ఈ కార్యక్రమం లో గౌటి గణేష్ యువసేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మరియు క్రాంతి కుమార్ శ్రీనివాస్ సాయి కుమార్ విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వం మీద ప్రజల్లో తీవ్ర స్థాయిలో వ్యతిరేకత

-గడప గడపకు వెళ్తున్న ఎమ్మెల్యేలను నిలదీస్తున్న ప్రజలు

చిత్తూరుమ జూలై 4 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్ది వైసీపీ ప్రభుత్వం మీద ప్రజల్లో తీవ్ర స్థాయిలో వ్యతిరేకత వ్యక్తమవుతోంది. గడప గడపకు వెళున్న ఎమ్మెల్యేలను సమస్యలపై స్థానికులు నిలదీస్తున్నారు. ఈ తరుణంలో తాజాగా వైసీపీకి అనుసంధానమైన ఐప్యాక్ బృందం సర్వే నిర్వహించింది. జనంలో అసంతృప్తి ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలు 40 మంది ఉన్నట్లు జాబితా సిద్ధం చేసినట్లు వైసీపీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఆ పార్టీ నేతల అంచనా ప్రకారం.. ఆ 40 మందిలో జిల్లాకు సంబంధించి చిత్తూరు, పలమనేరు ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు, వెంకటేశ్ గౌడ ఉన్నట్లు సమాచారం.

చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుపై భూఆక్రమణల ఆరోపణలు ప్రధానంగా వినిపిస్తున్నాయి. కొన్ని ఆక్రమణల్లో ఆయన పేరు బయట పడితే, మరికొన్నిచోట ఆయన అనుచరులు.. వైసీపీ రెండో స్థాయి నాయకుల పేర్లు ఉంటున్నాయి. కొన్ని అంశాల్లో గడప గడపలోనూ ఆయనకు ప్రజల నుంచి నిలదీతలు ఎదురయ్యాయి. ఏ శాఖలో ఏ స్థాయి అధికారి పోస్టింగ్ తీసుకోవాలనుకున్నా ఎమ్మెల్యేకు తెలియకుండా జరగడం లేదు. కార్పొరేషన్ నహా ఇతర కార్యాలయాల్లో ప్రధాన పనులు జరగాలంటే ఆ ఫైల్ ఎమ్మెల్యే వద్దకు వెళ్లి రావాల్సిందేననే ఆరోపణలు ఉన్నాయి. ఇక సొంత పార్టీలోనూ ఆయనకు ఇబ్బందులు ఉన్నట్లు చెబుతారు. దీనికి తోడు ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానందరెడ్డి నగదును విరివిగా ఖర్చు పెడుతున్నారు. ఈసారి చిత్తూరు టికెట్టు ఆయనకేనంటూ అతడి అనుచరులు విస్తృతంగా చెబుతున్నారు.

ఇక పలమనేరు నియోజకవర్గంలోని ప్రతి మండలంలోనూ ఎమ్మెల్యే వెంకటేశ్ గౌడకు బలమైన వ్యతిరేక వర్గాలున్నాయి. ఎమ్మెల్యేగా గెలిచిన ప్రారంభంలో పలమనేరు సమీపంలోని ఓ క్వారీని ఈయన స్వాధీనం చేసుకున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నియోజకవర్గంలో ఎక్కడ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలన్నా ఎమ్మెల్యేను ప్రసన్నం చేసుకోవాల్సిందేనన్న విమర్శలున్నాయి. ప్రజల నుంచీ వ్యతిరేకత ఎదుర్కొంటున్నారు. ఇక, నియోజకవర్గానికి చెందిన జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, ఎమ్మెల్యేకి మధ్య నిత్యం ప్రొటోకాల్ రగడ నడుస్తూనే ఉంది. ఇలా, పార్టీలోనే నెలకొన్న తీవ్ర వ్యతిరేకత కూడా ఈయనకు ప్రతికూలంగా మారిందన్న ప్రచారం జరుగుతోంది.

మరికొందరికీ పార్టీలోనే వ్యతిరేకత

జీడీనెల్లూరులో డిప్యూటీ సీఎం నారాయణస్వామికి, నగరిలో రోజాకు వారి నియోజకవర్గాల్లో బలమైన వ్యతిరేక వర్గాలు తయారయ్యాయి. ఈసారి వారికి టిక్కెట్లు ఇస్తే పనిచేయమని, వారి వ్యతిరేక వర్గ నాయకులు పలువురు బహిరంగంగా చెప్పేస్తున్నారు. నారాయణస్వామితో పాటు పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబుకు గడప గడప.. కార్యక్రమాల్లో నిత్యం నిలదీతలు ఎదురవుతున్న విషయం తెలిసిందే. ఇలాంటి నేపథ్యంలో ఎన్నికల సమయానికి ఐప్యాక్ ఇచ్చే జాబితాలో ఎవరెవరి పేర్లు ఉంటాయోననే ఆందోళన ఎమ్మెల్యేల్లో లేకపోలేదు.

నాలుగు రాష్ట్రాలకు బీజేపీ కొత్త సారథులు

- ఏపీ బీజేపీ చీఫ్‌గా పురంధేశ్వరి
-తెలంగాణ బీజేపీ చీఫ్‌గా కిషన్ రెడ్డిల
-పంజాబ్ బీజేపీ చీఫ్‌గా సునీల్ జఖర్
-జార్ఖండ్‌కు బాబూలాల్ మరండీ

న్యూ ఢిల్లీ/హైదరాబాద్ /అమరావతి (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: నాలుగు రాష్ట్రాలకు బీజేపీ కొత్త సారథులను పార్టీ జాతీయ నాయకత్వం ప్రకటించింది. ఏపీ బీజేపీ చీఫ్‌గా పురంధేశ్వరి, తెలంగాణ బీజేపీ చీఫ్‌గా కిషన్ రెడ్డిల పేర్లను పార్టీ ప్రకటించింది. పంజాబ్, జార్ఖండ్ రాష్ట్రాలకు కూడా కొత్త అధ్యక్షులను మార్చింది. పంజాబ్ బీజేపీ చీఫ్‌గా సునీల్ జఖర్, జార్ఖండ్‌కు బాబూలాల్ మరండీలను నియమిస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఇక పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యునిగా మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డిని జేపీ నడ్డా నియమించారు. మరోవైపు.. తెలంగాణ ఎన్నికల మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్‌గా ఈటల రాజేందర్‌ను పార్టీ నియమించింది. చడీ చప్పుడు కాకుండా ఏపీ అధ్యక్షుడి పదవి నుంచి సోమువీర్రాజును తొలగించిన అధిష్ఠానం.. కొత్త అధ్యక్షురాలిగా పురంధేశ్వరిని నియమిస్తూ పార్టీ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కాసేపటి క్రితమే అధికారిక ప్రకటన విడుదలైంది. ఏపీ బీజేపీ అధ్యక్ష పదవికి రాజీనామా చేయాల్సిందిగా సోము వీర్రాజును అధిష్ఠానం ఆదేశించింది. సోము వీర్రాజును తొలగిస్తున్నట్టు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా స్వయంగా ఆయనకే ఫోన్ చేసి చెప్పి షాక్ ఇచ్చారు. కొద్దిసేపటి క్రితం సోము వీర్రాజుకు జేపీ నడ్డా ఫోన్ చేశారు. "మీ టర్మ్ అయిపోయింది.. మిమ్మల్ని తప్పిస్తున్నాం.. రాజీనామా చేయాలి" అని సూచించారు. బీజేపీ కార్యాలయంలో అల్లూరి సీతా రామరాజు జయంతి కార్యక్రమాన్ని సోము వీర్రాజు నిర్వహించిన కాసేపటికే ఈ షాకింగ్ న్యూస్ ఆయన వినాల్సి వచ్చింది.ఏపీలో ఇటీవలి కాలంలో ఆయనపై కొందరు బీజేపీ నేతలు ఆగ్రహంతో ఉన్నారు. అదీ చాలదన్నట్టు కన్నా లక్ష్మీనారాయణ పార్టీని వీడటానికి కూడా కారణం సోము వీర్రాజేనన్న టాక్ నడిచింది. ఈ క్రమంలో సోము వీర్రాజుపై అధిష్ఠానానికి ఫిర్యాదులు కూడా వెళ్లాయి. లీగల్ సెల్ సమావేశంలో సోము చేసిన కామెంట్లపై పలువురు బీజేపీ నేతలు ఫిర్యాదు చేశారు. బీజేపీలో ఉంటే గెలవలేమనే రీతిలో సోము వీర్రాజు కామెంట్లు చేశారని ఫిర్యాదు లేఖలో స్పష్టం చేశారు. తానూ వేరే పార్టీకి వెళ్తే గెలిచేవాడినని సోము వీర్రాజు వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. అప్పటికే ఉన్న ఫీడ్ బ్యాక్‌తో పాటు ఈ ఫిర్యాదునూ అధిష్ఠానం సీరియస్‌గా తీసుకుందని పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలోనే అధ్యక్షుడి మార్పు ఆవశ్యకమని భావించిన అధిష్ఠాం సోమువీర్రాజును అధ్యక్ష పదవి నుంచి తొలగించి పురందేశ్వరిని నియమిస్తూ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం పురంధేశ్వరి అమర్నాథ్ యాత్రలో ఉన్నారు

తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య.....!

-రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్ .

సంగారెడ్డి,జూలై4 (నేటి నిజం ప్రతినిధి) తెలంగాణలో రైతులపై జరిగుతున్న అకృత్యాలను ఎదురించి పోరాడి అమరుడైన తొలి వ్యక్తి దొడ్డి కొమురయ్య అని రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్ అన్నారు.

మంగళవారం దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్, జిల్లా ఎస్పీ రమణ కుమార్, అదనపు కలెక్టర్ వీరారెడ్డి,ఇతర ప్రజా ప్రతినిధులు సందే మార్కెట్ ఏరియాలో గల దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణలో రైతులపై జరుగుతున్న అకృత్యాలను నిర్భయంగా ఎదిరించి సాయుధ పోరాటం చేసిన ధీశాలి దొడ్డి కొమురయ్యన్నారు. వారి సాయిధ పోరాటంతో ఉద్యమానికి ఊపిరి పోసారన్నారు.

తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత మహనీయులను గౌరవించుకుంటున్నా మన్నారు. అందులో భాగంగా దొడ్డి కొమురయ్య వర్ధంతిని అధికారికంగా జరుపుకుంటున్నా మని తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి పాటుపడుతున్న దన్నారు.

జిల్లా ఎస్పీ రమణ కుమార్ మాట్లాడుతూ అనాటి దొడ్డి కొమురయ్య మరణంతో రైతాంగ ఉద్యమం తెలంగాణ సాయుధ విప్లవోద్యమం వైపుగా కొనసాగిందని తెలిపారు. భూమి,భుక్తి, విముక్తి కోసం పోరాడిన మహనీయుడు దొడ్డి కొమరయ్య అని కొనియాడారు.

అదనపు కలెక్టర్ వీరారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ పోరాటంలో దొడ్డి కొమురయ్య దొరలు, భూస్వాముల దౌర్జన్యానికి ఎదురునిలిచి తన ప్రాణాలర్పించారన్నారు. తెలంగాణ సమాజంలో అన్యాయాన్ని ఎదురించే ధైర్యం మహనీయుల స్ఫూర్తి వల్లనే వచ్చిందన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బొంగుల విజయలక్ష్మి, డిసిసిబి వైస్ చైర్మన్ మాణిక్యం, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి జగదీష్, రెవిన్యూ డివిజనల్ అధికారి రవీందర్ రెడ్డి, డీఎస్పీ రవీందర్ రెడ్డి, కార్పొరేటర్ పుష్ప నగేష్,తదితరులు పాల్గొన్నారు.

హరితహారంలో వంద శాతం లక్ష్యాన్ని సాధించాలి

సంపద వనాల ఏర్పాటు పై దృష్టి సారించాలి-జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్.

సంగారెడ్డి, జూలై 04 (నేటి నిజం ప్రతినిధి) హరితహారంలో జిల్లా లక్ష్యం మేరకు మొక్కలు నాటి వంద శాతం లక్ష్యాన్ని పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ అధికారులను ఆదేశించారు.

మంగళవారం కలెక్టర్ వివిధ అంశాలపై జిల్లా అధికారులు, రెవిన్యూ డివిజనల్ అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీఓ లు, మున్సిపల్ కమిషనర్లు, వ్యవసాయ శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్లకు ఇరువైపుల, చెరువులు, కాల్వ గట్లపైన, అటవీ ప్రాంతాలు, ఖాళీ ప్రదేశాల్లో విరివిగా మొక్కలు నాటేలా ఈ జీఎస్ లో వంద శాతం గుంతలు తవ్వించాలని సూచించారు. లేబర్ మొబ లైజేషన్ ఎక్కువగా ఉండాలన్నారు.

ఎవెన్యూ ప్లాంటేషన్ పై దృష్టి సారించాలని, పల్లె ప్రకృతి వనం గ్యాప్స్ లో కొత్త మొక్కలు పెట్టాలన్నారు. తెలంగాణ క్రీడా ప్రాంగణము, వైకుంఠధామం, డంపింగ్ యార్డ్ చుట్టూ బయో ఫెన్సింగ్ వేయాలని సూచించారు. గ్రామపంచాయతీ మొదలు జిల్లా స్థాయి వరకు అన్ని కార్యాలయాల లో మొక్కలు పెట్టాలన్నారు. ప్రతి గ్రామ పంచాయితీ, మున్సిపాలిటీలలో ఇంటింటికి మొక్కలు ఇవ్వాలని, ప్రతి ఇంటికి ఎన్ని మొక్కలు ఇచ్చాం ఎన్ని ఉన్నాయి ప్రస్తుతం ఇచ్చిన మొక్కల వివరాలు రిజిస్టర్లో నమోదు చేయాలని సూచించారు.

జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో కూడా లక్ష్యాన్ని పూర్తి చేయాలని తెలిపారు.

సంపద వనాలు (దశాబ్దివనాలు) ఏర్పాటు చేయడంపై దృష్టి సారించాలన్నారు.

జిల్లాలో పోడు లబ్ధిదారులకు పట్టాల పంపిణీ కి అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

ఎరువులు కొరత తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు జాగ్రత్తలు తీసుకోవాలని, యూరియా, డీ.ఏ.పీ, కాంప్లెక్స్ ఎరువుల నిల్వల గురించి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని , సరిపడా ఎరువులు అందుబాటులో ఉంచాలని వ్యవసాయ అధికారులకుతెలిపారు. కొత్త రైతుల వివరాలను అప్డేట్ చేయాలన్నారు.

ఏ ఈ ఓ లు ఎరువులు ,విత్తనాల గ్రౌండ్ స్టాక్,బుక్ స్టాక్ నిల్వలను పరిశీలించి నివేదికను ఇవ్వాలని ఆదేశించారు.

సీ ఎం ఆర్ కింద కేటాయించిన ధాన్యం, మిల్లింగ్ చేసిన బియ్యం నిల్వలకు సంబంధించి జిల్లా అధికారులతో పాటు తహసీల్దార్లు రైస్ మిల్లులను సందర్శించి కేటాయించిన ధాన్యం నిల్వలు ఎంత, వాటిలో ఎంత ధాన్యం మిల్లింగ్ జరిపారు, ఇంకా మిగిలిన ధాన్యం అందుబాటులో ఉందా లేదా అన్నది స్టాక్ రిజిస్టర్ ఆధారంగా క్షేత్ర స్థాయిలో పరిశీలించి నివేదికను అందజేయాలన్నారు.

బీసీలకు లక్ష రూపాయల ఆర్థిక సాయంనకు సంబంధించి కుల వృత్తులకు సంబంధించి, కుల వృత్తులు కాకుండా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, నిబంధనల మేరకు అర్హత గల వారి దరఖాస్తులను త్వరితగతిన ఆన్లైన్లో పంపాలన్నారు.

మంజూరైన అన్ని గ్రామ పంచాయతీ భవనాలు ఈ వారంలోగా గ్రౌండింగ్ చేయాలని ఎంపీడీవోలు, ఎంపీఓలకు ఆదేశించారు. అన్ని వైకుంఠధామాలకు విద్యుత్, నీటి కనెక్షన్ ఇవ్వాలని తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, ఆయా శాఖల జిల్లా అధికారులు, మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, డి ఎల్ పి ఓ లు,ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీఓలు, ఏ పి ఓలు, ఏవోలు, ఏ ఈ ఓలు, తదితరులు పాల్గొన్నారు.

సొంతగూటికి రాజగోపాల్ రెడ్డి...?

-కాంగ్రెస్‌లో చేరికపై పొంగులేటితో రాజగోపాల్‌రెడ్డి సంప్రదింపులు
-ఈటల మాత్రమే కాదు.. తాము కూడా ఉద్యమకారులమే.
-ఈటలకు కీలక పదవి పై విజయశాంతి గరం..గరం..

హైదరాబాద్ జూలై 4 (ఎక్స్ ప్రెస్ న్యూస్): తెలంగాణ బీజేపీకి కొత్త అధ్యక్షుడిగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని నియమించిన తర్వాత కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. తీవ్ర అసంతృప్తి జ్వాలలు ఎగసిపడుతున్నాయి. ఉన్నట్టుండి బండి సంజయ్‌ను అధ్యక్షుడిగా తొలగించడాన్ని పలువురు సీనియర్లు జీర్ణించుకోలేకపోతున్నారు. హైకమాండ్ తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఇంత సడన్‌గా అధ్యక్షుడ్ని మార్చాల్సిన అవసరం ఏమొచ్చింది? అని సీనియర్లు ప్రశ్నిస్తున్నారు. ఇక అధిష్ఠానం వ్యవహారశైలిపై మాజీ ఎంపీ వివేక్, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, తదితరులు తీవ్ర అసంతృప్తిలో ఉన్నట్లు తెలుసోంది. ఈటల రాజేందర్‌కు తెలంగాణ ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్‌గా నియమించడంపై విజయశాంతి గరం అయినట్లు తెలుస్తోంది. ఈటల మాత్రమే కాదు.. తాము కూడా ఉద్యమకారులమేనని విజయశాంతి వ్యాఖ్యానించారు. బీజేపీలో చోటుచేసుకున్న తాజా పరిణామాలు భవిష్యత్‌లో ఎలాంటి పరిస్థితులకు దారి తీస్తాయో వేచి చూడాలి.

సొంతగూటికి రాజగోపాల్ రెడ్డి...?

ఇదిలా ఉంటే ఇటీవల ఖమ్మం సభలో రాహుల్ గాంధీ సమక్షంలో హస్తం గూటికి చేరిన పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో బీజేపీ నేత కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి భేటీ అయ్యారు. కాంగ్రెస్‌లో చేరికపై పొంగులేటితో రాజగోపాల్‌రెడ్డి సంప్రదింపులు జరిపారని తెలుస్తోంది. ఇప్పటికే రాజగోపాల్‌రెడ్డిని పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. దీంతో రాజగోపాల్ సొంతగూటికి చేరబోతున్నారా అనే ఊహాగానాలు వెలువడుతున్నాయి. కమలం పార్టీలో చోటుచేసుకున్న పరిణామాలతో తీవ్ర అసంతృప్తిలో ఉన్న రాజగోపాల్‌రెడ్డి హస్తం గూటికి చేరడం ఖాయమని తెలుస్తోంది.

ఇక కర్ణాటకలో అధికారం దక్కించుకున్న కాంగ్రెస్ పార్టీ మంచి ఊపుమీద ఉంది. తెలంగాణలో కూడా అధికారం చేజిక్కించుకోవాలని ప్రయత్నం చేస్తోంది. ఆ దిశగా హస్తం పార్టీ పావులు కదుపుతోంది. ముఖ్యనేతలు కాంగ్రెస్‌లో చేరబోతున్నారంటూ తెలంగాణ కాంగ్రెస్ ఇంఛార్జ్ మాణిక్‌రావు ఠాక్రే ఇప్పటికే ప్రకటించారు. ఇందులో భాగంగానే పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరిపోయారు. త్వరలోనే జూపల్లి కృష్ణారావు కూడా చేరనున్నారు. వీరితో పాటు మరికొందరు హస్తం గూటికి చేరనున్నట్లు చర్చ నడుస్తోంది.

తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా బండి సంజయ్‌ను తప్పించి.. ఆయన స్థానంలో కిషన్‌రెడ్డికి బాధ్యతలు అప్పగించింది. అటు ఏపీలో కూడా సోము వీర్రాజును అధ్యక్షుడిగా తప్పించి.. ఆయన స్థానంలో పురంధేశ్వరిని పార్టీ అధ్యక్షురాలిగా బీజేపీ అధిష్ఠానం నియమించింది. తెలుగు రాష్ట్రాలతో పాటు మరో మూడు రాష్ట్రాల్లో బీజేపీ అధ్యక్షులను హైకమాండ్ మార్చింది.

కాళేశ్వరం నీరొస్తే రైతులు బోర్లు వేసుకోవాల్సిన అవసరం ఏముంది

-ముఖ్యమంత్రి నియోజకవర్గంలో రైతులు విత్తనాలు కూడా వేయని పరిస్థితి
- టీపిసిసి అధికార ప్రతినిధి బోరెడ్డి అయోధ్య రెడ్డి

హైదరాబాద్ జూలై 4 (ఎక్స్ ప్రెస్ న్యూస్);నెల రోజులు వర్షాలు పడనందుకే ముఖ్యమంత్రి నియోజకవర్గం గజ్వేల్, సిద్దిపేట లాంటి ప్రాంతాల్లో విత్తనాలు కూడా వేయని పరిస్థితి నెలకొందని కాళేశ్వరం గురించి గొప్పలు చెప్పుకున్న సీఎం ఇప్పుడు ఎం చెబుతారని టీపిసిసి అధికార ప్రతినిధి బోరెడ్డి అయోధ్య రెడ్డి ప్రశ్నించారు.మంగళవారం గాంధీ భవన్ లో మీడియా సమావేశం లో బొజ్జ సంధ్యా రెడ్డి తో కలిసి మాట్లాడారు.కాళేశ్వరం అవినీతి కి కేంద్రం అని ఇప్పుడే తెలుస్తుందని,తెలంగాణ ఏర్పాటు అయ్యేనాటికి 19 లక్షల 3 వేల విద్యుత్ కనెక్షన్ లు ఉంటే.. ఇప్పుడు 27 లక్షల 49 వేల కనెక్షన్ లు ఉన్నాయన్నారు.కాళేశ్వరం ఉపయోగపడితే రైతులు బోర్లు వేసుకోవాల్సిన అవసరం ఏముందని అయోధ్య రెడ్డి ప్రశ్నించారు.కాళేశ్వరం 18 లక్షల పాత ఆయకట్టు.. మరో 18 లక్షలు కొత్త ఆయకట్టు అని చెప్పారు 82 వేల కోట్లు నిధులు ఖర్చు చేశారు.2009 - 14 తెలంగాణ భవన్ కి టెలిపోన్ బిల్ కట్టకపోతే కనెక్షన్ లు కట్ చేశారు..ఉద్యోగులకు జీతాలు ఇయ్యక నిరసనలు తెలిపారు.ఈరోజు మీకు 1200 కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయన్నారు.కాళేశ్వరం ద్వారా నీళు ఎత్తిపోయలేదు.. నిధులు ఎత్తిపోశారు..కాళేశ్వరం ద్వారా కెనాల్ నుండి ఏ ఒక్క ఎకరకైనా నీళ్లు ఇచ్చారా..కాళేశ్వరం కెసిఆర్ కుటుంబానికి ఏటీఎం అని చెబుతున్న బీజేపీ నాయకులు ఎం చర్యలు తీసుకున్నారని నిలదీశారు...మేము ఆధారాలతో సహా వారికీ ఇచ్చాం.. చర్యలు చేపట్టలేదు ముఖ్యమంత్రి లాంటి నిరో చక్రవర్తి వల్లే ఇన్ని ఇబ్బందులు తలెత్తాయని అయోధ్య రెడ్డి ఆవేదన వ్యక్తం చేసారు.

ఆవిష్కరణలు మరియు స్టార్టప్ పర్యావరణ వ్యవస్థకు మద్దతు ఇవ్వడం అన్ని దేశాల సమిష్టి బాధ్యత: శ్రీ పీయూష్ గోయల్

న్యూఢిల్లీ, జులై 4:కేంద్ర వాణిజ్యం మరియు పరిశ్రమలు, వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం డ ప్రజాపంపిణీ మరియు జౌళి శాఖ మంత్రి శ్రీ పీయూష్ గోయల్ మాట్లాడుతూ, ప్రపంచ స్టార్టప్ పర్యావరణ వ్యవస్థలో స్టార్టప్‌లు అభివృద్ధి చెందడానికి భారతదేశం యొక్క భారీ ఆర్థిక స్థాయి మరియు మార్కెట్ సామర్థ్యం కీలక పాత్ర పోషించాయని అన్నారు. ఈ రోజు హర్యానాలోని గురుగ్రామ్‌లో జరిగిన 'స్టార్టప్ 20 శిఖర్'లో శ్రీ గోయల్ ప్రసంగిస్తూ, ప్రపంచ సవాళ్లను పరిష్కరించడానికి ప్రపంచంలోని అన్ని ప్రాంతాలలో కలుపుకొని, సహాయక మరియు సుస్థిరమైన స్టార్టప్ పర్యావరణ వ్యవస్థలను పెంపొందించడానికి ప్రపంచ ప్రయత్నం జరగాలని అన్నారు.

శ్రీ గోయల్ మాట్లాడుతూ, ఇది కేవలం కొన్ని దేశాల పాత్ర మాత్రమే కాదు, ఆవిష్కరణ మరియు స్టార్టప్ పర్యావరణ వ్యవస్థకు మద్దతు ఇవ్వడం అన్ని దేశాల సమిష్టి బాధ్యత అని అన్నారు. జీ20లో స్టార్టప్‌లపై చర్చల ప్రాముఖ్యతను ఎత్తిచూపిన మంత్రి, ఆలోచనల మార్పిడి, ఉత్తమ అభ్యాసాలు మరియు నిధుల యంత్రాంగాలను సులభతరం చేయడం మరియు పరిశోధన మరియు అభివృద్ధిలో సహకారాన్ని ప్రోత్సహించడంపై దృష్టి పెట్టాలని మంత్రి అన్నారు.

స్టార్టప్ 20 ఎంగేజ్‌మెంట్ గ్రూప్‌ను మంత్రి ప్రశంసించారు. విభిన్న అనుభవాలు మరియు విజ్ఞానంతో కూడిన ఈ సమిష్టి చర్యలు దేశాల మధ్య సహకారాన్ని పెంపొందించడానికి మరియు అంతరాలను తగ్గించడానికి ఉద్దేశించబడింది. స్థానికంగా మరియు అంతర్జాతీయంగా పాల్గొనేవారు తమ స్వంత స్టార్టప్ ప్రయాణాలను మరింతగా పెంపొందించుకోవడానికి మరియు వారి సంబంధిత దేశాలలో వాణిజ్య సంస్థల వృద్ధికి దోహదపడేందుకు విలువైన జ్ఞాపకాలు, అభ్యాసాలు మరియు అనుబంధాలతో బయలుదేరుతారని శ్రీ గోయల్ ఆశాభావం వ్యక్తం చేశారు. స్టార్టప్ 20 ద్వారా భారతదేశం తన భాగస్వామ్య దేశాలతో సన్నిహితంగా ఉండటం ఆనందంగా ఉందని మరియు అనుభవాలను పంచుకోవడానికి మరియు భవిష్యత్తును పునర్నిర్మించే కొత్త తరం ఉద్యోగ సృష్టికర్తలను ప్రోత్సహించడానికి కలిసి పని చేయడానికి కట్టుబడి ఉందని మంత్రి అన్నారు.

స్టార్టప్‌లకు ఆకర్షణీయమైన అత్యధిక యువ జనాభా సానుకూలతతో ఉత్తమ ప్రతిభ మరియు నైపుణ్యంతో భారతదేశం ఒక ప్రత్యేకమైన స్థానంలో ఉందని శ్రీ పీయూష్ గోయల్ సూచించారు. భారతదేశానికి ప్రత్యేకమైన స్టార్టప్ సంస్కృతి మరియు పెద్ద మార్కెట్ సామర్థ్యం ఉందని, ఇది స్టార్టప్‌లకు నిజంగా ప్రయోజనకరమని ఆయన అన్నారు.

స్టార్టప్ ఎకోసిస్టమ్‌లో సాపేక్షంగా కొత్తగా ప్రవేశించిన భారతదేశం ఇప్పటికే ప్రపంచంలో మూడవ అతిపెద్ద స్టార్టప్ ఎకోసిస్టమ్‌గా మారిందని మంత్రి అన్నారు. దేశం యొక్క ఆకాంక్షలు ఈ విజయానికి మించి విస్తరించి ఉన్నాయని, యువతలో మాత్రమే కాకుండా విభిన్న వయస్సుల వ్యక్తులలో కూడా వ్యాపార వ్యవస్థాపకతను పెంపొందించడంపై దృష్టి సారిస్తుందని శ్రీ గోయల్ తెలిపారు. గత ఏడు సంవత్సరాలుగా, భారతదేశంలోని 100,000 నమోదిత స్టార్టప్‌లు, 100 కంటే ఎక్కువ యునికార్న్‌లతో సహా, ఆరోగ్యం, ఆర్థికం మరియు వ్యవసాయం వంటి వివిధ రంగాలలో గణనీయమైన కృషి చేశాయని మరియు ఉపాధి అవకాశాలను సృష్టించి, ఆవిష్కరణలకు ఊతమిచ్చాయని ఆయన అన్నారు.

హర్యానా రాష్ట్రంలో ఆర్థిక శక్తిగా పేరొందిన గురుగ్రామ్, 100కి పైగా ఫార్చ్యూన్ 500 కంపెనీలు, ప్రముఖ టెక్ సంస్థలు మరియు అనేక స్టార్టప్‌లతో భారతదేశ స్టార్టప్ ఎకోసిస్టమ్ యొక్క ఉత్సాహ ప్రగతిని ప్రదర్శిస్తుందని శ్రీ గోయల్ చెప్పారు.

రాజస్థాన్‌లోని ప్రతాప్‌గఢ్‌లో రూ.5600 కోట్ల విలువైన 11 జాతీయ రహదారి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసిన శ్రీ నితిన్ గడ్కరీ

న్యూఢిల్లీ, జులై 4:కేంద్ర రోడ్డు రవాణా డజాతీయ రహదారుల శాఖ మంత్రి శ్రీ నితిన్ గడ్కరీ, రాజస్థాన్‌లోని ప్రతాప్‌గఢ్‌లో రూ.5600 కోట్ల రూపాయల విలువైన 11 జాతీయ రహదారి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేశారు.రాజస్థాన్‌లో, మొత్తం 219 కి.మీ. పొడవుతో, రూ.3,775 కోట్ల వ్యయంతో నిర్మించిన నాలుగు జాతీయ రహదారుల ప్రాజెక్టులను నితిన్ గడ్కరీ ఇవాళ ప్రారంభించారు. 48వ నంబర్ జాతీయ రహదారిపై కిషన్‌గఢ్-గులాబ్‌పుర సెక్షన్‌లో నిర్మించిన 6 వరుసల రహదారి, అజ్మీర్ డ భిల్వారా జిల్లాల ఆర్థిక, సామాజిక వృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది. గులాబ్‌పుర-చిత్తోర్‌గఢ్ సెక్షన్‌లో నిర్మించిన 6 వరుసల జాతీయ రహదారి, భిల్వారా డ చిత్తోర్‌గఢ్ జిల్లాల్లోని ఉదయపూర్, జైపూర్, కోట ప్రాంతాల అనుసంధానాన్ని మరింత బలోపేతం చేస్తుంది. ఫతేనగర్ వద్ద, 162ఏ జాతీయ రహదారిపై నిర్మించిన 4 వరుసల ఆర్‌వోబీ, రైల్వే క్రాసింగ్ వద్ద వాహన రద్దీ సమస్యను పరిష్కరిస్తుంది.

సీఆర్ఐఎఫ్ కింద, మంద్రాయల్‌లో చంబల్ నదిపై నిర్మించిన హైలెవల్ వంతెనను కూడా కేంద్ర మంత్రి ఇవాళ ప్రారంభించారు. ఈ నిర్మాణంతో, రాజస్థాన్‌లోని మంద్రాయల్, కరౌలి, మధ్యప్రదేశ్‌లోని సబల్‌గఢ్ ప్రాంతాలు అనుసంధానం అవుతాయి.

రూ.1850 కోట్ల నిర్మాణ వ్యయంతో, మొత్తం 221 కి.మీ. పొడవుతో నిర్మించే 7 ప్రాజెక్టులకు కూడా శ్రీ నితిన్ గడ్కరీ శంకుస్థాపన చేశారు. వీటి నిర్మాణం పూర్తయితే, ప్రముఖ ఆధ్యాత్మిక ప్రదేశం నాథద్వారా-ఉదయపూర్ విమానాశ్రయం మధ్య నేరుగా రాకపోకలకు ఉపయోగపడతాయి. ప్రతాప్‌గఢ్ బైపాస్ నిర్మాణం వల్ల నగరంపై ట్రాఫిక్ ఒత్తిడి తగ్గుతుంది. రాస్ నుంచి బియోరా వరకు రహదారి నిర్మాణంతో భిల్వారా వైపు వాహనాలు అవ

జీవో59 దరఖాస్తుదారులకు అవగాహన కల్పించుటకై పర్యటించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, జులై 4: (నేటినిజం ప్రతినిధి): సత్తుపల్లి పట్టణంలో మంగళవారం జీవో 59 దరఖాస్తు దారులకు అవగాహన కల్పించుటకై పర్యటించిన జిల్లా కలెక్టర్ జవహర్ నగర్ లో ల్యాండ్రి షాప్ నిర్వహిస్తున్న నిమ్మగడ్డ సత్యనారాయణను బిసిలకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం దరఖాస్తుపై ఆరాతీశారు. సర్టిఫికెట్లు పొందింది లేనిది అడిగి తెలుసుకున్నారు. తాను ఆర్థిక సహాయానికి దరఖాస్తు చేసినట్లు ఆయన కలెక్టర్ కు తెలిపారు. మంజూరు మొత్తంతో స్ట్రీమ్ ఐరన్ పెట్టాలని, వాషింగ్ మెషిన్ ఏర్పాటు చేసుకోవాలని, వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా కల్లూరు ఆర్డీవో సూర్యనారాయణ, సత్తుపల్లి తహసీల్దార్ శ్రీనివాసరావు, మునిసిపల్ కమిషనర్ సుజాత, అధికారులు తదితరులు ఉన్నారు.

మార్పులు, చేర్పులు రానున్న ఎన్నికల్లో బీజేపీకి లాభం చేకూరుస్తాయా?

హైదరాబాద్ జూలై 4 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఇప్పటి వరకూ అధ్యక్షుడిగా ఉన్న ఎంపీ బండి సంజయ్ కుమార్ తన పదవికి రాజీనామా చేశారు. బండిని మార్చొద్దని.. ఆయన్ను మారిస్తే రాష్ట్రంలో బీజేపీకి వరిస్థితులు అనుకూలించవని పదే పదే నివేదికలు, ఫిర్యాదులు అధిష్టానానికి వెళ్లాయి. మరోవైపు ఆర్ఎస్ఎస్ కూడా ఈ మార్పును తీవ్రంగా ఖండించింది. ఈ క్రమంలోనే తనకు ఎలాంటి పదవి అక్కర్లేదని.. సామాన్య కార్యకర్తగానే పార్టీకోసం పనిచేస్తానని కూడా బండి తన అత్యంత సన్నిహితుల వద్ద భావోద్వేగానికి లోనైనట్లుగా వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. దీంతో అధ్యక్షుడి ఎంపికలో మల్లగుల్లాలు పడిన అధిష్టానం ఆఖరికి మార్పులు, చేర్పులు చేసేసింది. అయితే బండిని కేంద్ర కేబినెట్‌లోకి తీసుకోనున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ పదవిని స్వీకరించడానికి బండి సిద్ధంగా ఉన్నారా లేదా అనేది తెలియాల్సి ఉంది. ఎన్నికల ముందు బీజేపీ అగ్రనాయకత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని అగ్రనాయకత్వం నియమించింది. రెండు మూడ్రోజుల్లో అధ్యక్ష పదవీ బాధ్యతలను కిషన్ రెడ్డి స్వీకరించనున్నారు. ఇక ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌కు తెలంగాణ ఎన్నికల నిర్వహణ ఛైర్మన్‌గా కేంద్రం నియమించింది. మరోవైపు ఏపీ బీజేపీ అధ్యక్షురాలిగా ఎవరూ ఊహించని వ్యక్తిని బీజేపీ అధిష్టానం ఎంపిక చేసింది. సీనియర్ నేత, దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ కుమార్తె దగ్గుబాటి పురందేశ్వరిని రాష్ట్ర అధ్యక్షురాలిగా నియమించడం జరిగింది. ఇప్పటి వరకూ అధ్యక్షుడిగా ఉన్న సోమువీర్రాజు స్థానంలో సత్యకుమార్, సుజనా చౌదరిని కూడా పరిశీలించిన అధిష్టానం ఆఖరి నిమిషంలో.. పురందేశ్వరిని నియమించడం పెద్ద ట్విస్టే అని చెప్పుకోవచ్చు. అధ్యక్ష పదవుల మార్పులకు సంబంధించి, ఇతర నేతల పదవులకు సంబంధించి అన్నీ అధికారిక ప్రకటనలు వచ్చేశాయి. తాజా పరిణామాలతో తెలుగు రాష్ట్రాలపై బీజేపీ స్పెషల్ ఫోకస్ పెట్టిందని చెప్పుకోవచ్చు. తెలుగు రాష్ట్రాలతో పాటు రాజస్థాన్, పంజాబ్‌కు కూడా అధ్యక్షులను అధిష్టానం మార్చింది. ఈ మార్పులు, చేర్పులు రానున్న ఎన్నికల్లో ఏ మాత్రం బీజేపీకి లాభం చేకూరుస్తాయో వేచి చూడాలి మరి.

బొగ్గు వ్యాగన్ లో మంటలు.. తప్పిన గూడ్స్ రైలు ప్రమాదం

కరీంనగర్, జులై 4:ఎద్దపల్లి మండలం రాఘవపూర్ రైల్వే స్టేషన్ వద్ద మరో సారి పెనుప్రమాదం తప్పింది. మంగళవారం గోదావరి ఖని నుండి నిజామాబాద్ 61 బోగీల్లో బొగ్గుతో వెళుతున్న వ్యాగన్ లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వ్యాగన్ లోని బోగీలో బొగ్గులో వేడి ఉత్పత్తై మంటలు చెలరేగాయి. గమనించిన రైల్వే సిబ్బంది స్టేషన్ లో గూడ్స్ రైలు నిలిపి పెద్దపల్లి ఫైర్ స్టేషన్ కు సమాచారం అందించారు.

ఫైర్ అధికారి దేవనంది శ్రీనివాస్, లీడింగ్ ఫైర్ మెన్ సిరాజొద్దిన్, డ్రైవర్ ఆపరేటర్ చంద్రయ్య, ఫైర్ మెన్ శ్రావణ్ కుమార్, నరేందర్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. దీంతో పెను రైలు ప్రమాదం తప్పింది. ఇటీవల పొలాల్లో మంటలు రైల్వే స్టేషన్ వైపు వ్యాపించగా సిగ్నల్ వ్యవస్థ, ఆగి ఉన్న పెట్రోల్ ట్యాంకర్ల రైలుకు అంటుకోకుండా అప్రమత్తంగా వ్యవహరించడంతో ప్రమాదం తప్పింది. మళ్ళీ రాఘవపూర్ స్టేషన్ వద్ద గూడ్స్ రైలు బోగీలోని బొగ్గు మంటలు అంటుకోవడం, సకాలంలో ఆర్పివేయడంతో మరోసారి పెను ప్రమాదం తప్పింది. రైల్వే పోలీసులు, అధికారులు, సిబ్బంది పర్యవేక్షించారు.

ఆహ్వానము

జివిఆర్ కల్చరల్ ఫౌండేషన్

GVR CULTURAL FOUNDATION

ప్రపంచ రికార్డులు నెలకొల్పిన శ్రీత్యాగరాయ గానసభ

" కవిశేఖర " శ్రీ జన్నా భట్ల నరసింహప్రసాద్ రచించిన

" వ్యాస మంజూష " గ్రంథావిష్కరణ - డా॥ హిప్నో పద్మాకమలాకర్ గారికి

అంకితోత్సవం మరియు జన్నాభట్ల నరసింహప్రసాద్ కథలు,

నవలికలు - పరిశీలన పై పరిశోధన గావించి డాక్టరేట్ పొందిన

డా॥ మట్టా హారిక, విజయవాడ అభినందన సత్కారం



ముఖ్య అతిథి :

పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్

ప్రముఖ సాహితీవేత్త, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ పూర్వ ఉపకులపతి

గౌరవ అతిథి : ప్రా॥ ముదిగొండ శివప్రసాద్ — చారిత్రక నవలా చక్రవర్తి

సభాధ్యక్షులు : శ్రీ పాత్తూరి సుబ్బారావు — సంపాదకులు, సాహితీ కిరణం

సభాప్రారంభం : శ్రీ కళా వి.ఎస్.జనార్ధనమూర్తి — అధ్యక్షులు, శ్రీ త్యాగరాయ గానసభ

అతిథుల సత్కారం : శ్రీ బైస దేవదాసు — సంపాదకులు, నేటి నిజం

పుస్తక సమీక్ష : శ్రీ పెద్దూరి వెంకటదాసు — కవి, రచయిత

జోతి ప్రకాశనం : శ్రీమతి శేషభట్టార్ రజిత ఆచార్య — కూచిపూడి నాట్యగురువు

కృతి స్వీకర్త

డా॥ హిప్నో పద్మాకమలాకర్

స్వందన : డా॥ హిప్నో పద్మాకమలాకర్, డా॥ మట్టా హారిక, శ్రీ జనాభట్ల నరసింహప్రసాద్

అభినందన సత్కార స్వీకర్త

డా॥ మట్టా హారిక, విజయవాడ

సాంస్కృతిక కార్యక్రమం : సంగీత విభావరి

గానం : శ్రీ లక్ష్మీనరసింహ సంగీత కళాశాల ప్రిన్సిపాల్, సంగీత గురువు, నాగారం, శ్రీమతి జన్నా భట్ల లక్ష్మీకామేశ్వరి గారి శిష్యులు. మెరుగు విష్ణు భగవాన్, టి. ఆర్తిన్, టి. చరణ్, డి. ధృపద్, కె. సత్యసాయిసుజయ్, కె. యశశ్విన్, గానవి, గొర్తి శ్రీధన్వి

కూచిపూడి నృత్యం: బేబి శేషభట్టార్ ఆరోహి శరణ్య

08-07-2023, శనివారం, కళాసుబ్బారావు కళావేధిక, చిక్కడపల్లి, హైదరాబాద్.

లయన్ గుదిబండి వెంకటరెడ్డి, ఛైర్మన్ — లయన్ వి.వి. రాఘవరెడ్డి — ప్రధాన కార్యదర్శి , జివిఆర్ కల్చరల్ ఫౌండేషన్

శ్రీమతి కళా శారదా దీక్షితులు — ప్రధాన కార్యదర్శి, శ్రీత్యాగరాయ గానసభ

హరితహారంలో వంద శాతం లక్ష్యాన్ని సాధించాలి-జిల్లా కలెక్టర్ రాజర్షి షా

మెదక్, జులై 4:నేటినిజం ప్రతినిధి):మంగళవారం కలెక్టర్ వివిధ అంశాలపై జిల్లా అధికారులు, , ఎంపీడీవోలు, ఎంపీఓ ల తో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి పలు సూచనలు చేశారు. ప్రతి రోజు 30 వేల కూలీ లను ఏర్పాటు చేయాలి , వా రం లో కచ్చితంగా 8 లక్షల మొక్కలు నాటాలి . వేగవంతం గా మొక్కలు నాటాలి, బృహత్ పల్లె ప్రకృతి వనాలు భాగంగా కొత్త ప్లాంటేషన్ ఏర్పాటు చేయాలి , అలాగే గ్యాప్ ప్లాంటేషన్ గుర్తించాలి , అటవీ శాఖ , ఆఖీఆం శాఖ తమ తమ టార్గెట్ ల ను పూర్తీ చేయాలి . ఇఊ వర్కర్స్ ను పూర్తీ గా వినియోగించు కోవాలి, లేబర్ మొబలైజేషన్ ఎక్కువగా ఉండాలన్నారు . ఈ జీ ఎస్ లో వంద శాతం గుంతలు తవ్వించాలని సూచించారు సంఎద వనాలు (దశాబ్దివనాలు) ఏర్పాటు చేయడంపై దృష్టి సారించాలన్నారు. సంపద వనాల కు 70 బ్లోక్స్ సంబంధించి 167 ఎకరాలు గుర్తించాము, 24 బ్లోక్స్ లో ప్లాంటేషన్ కు అనుకూలత లేదని, ఎంపీడీఓ లు రిపోర్ట్ ఇచ్చారు . డీపీఓ , ఆఊ , జాయింట్ ఇన్స్పెక్షన్ చేసి రిపోర్ట్ ఇవ్వండి , ప్రభుత్వ భూమి లలో ఏంక్రోమెంట్ ను గుర్తించి సంపద వనాలకు ప్లాంటేషన్ జరగాలని తెలిపారు పి ఆర్ రోడ్, ఆర్ డ బి రోడ్, ఔఊ రోడ్ కి ఇరువై పులా ప్లాంటేషన్ జరగాలని తెలిపారు . ఎవెన్యూ ప్లాంటేషన్ పై దృష్టి సారించాలని, . తెలంగాణ క్రీడా ప్రాంగణము, వైకుంఠధామం, డంపింగ్ యార్డ్ చుట్టూ బయో ఫెన్సింగ్ వేయాలని సూచించారు. గ్రామపంచాయతీ మొదలు జిల్లా స్థాయి వరకు అన్ని కార్యాలయాల లో మొక్కలు పెట్టాలన్నారు. ప్రతి గ్రామ పంచాయితీ, మున్సిపాలిటీ లలో ఇంటింటికి మొక్కలు ఇవ్వాలని, ప్రతి ఇంటికి ఎన్ని మొక్కలు ఇచ్చాం ఎన్ని ఉన్నాయి ప్రస్తుతం ఇచ్చిన మొక్కల వివరాలు రిజిస్టర్లో నమోదు చేయాలని సూచించారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో కూడా లక్ష్యాన్ని పూర్తి చేయాలని తెలిపారు. మంజూరైన అన్ని గ్రామ పంచాయతీ భవనాలు ఈ వారంలోగా గ్రౌండింగ్ చేయాలని ఎంపీడీవోలు, ఎంపిఓలకు ఆదేశించారు. అన్ని వైకుంఠధామాలకు విద్యుత్, నీటి కనెక్షన్ ఇవ్వాలని తెలిపారు. బీసీలకు లక్ష రూపాయల ఆర్థిక సాయంనకు సంబంధించి కుల వృత్తులకు సంబంధించి, కుల వృత్తులు కాకుండా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, నిబంధనల మేరకు అర్హత గల వారి దరఖాస్తులను త్వరితగతిన ఆన్లైన్లో పంపాలన్నారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ , పీడీ ఆఖీఆం శ్రీనివాస్ , ఆఊ రవి ప్రసాద్ ,ఆయా శాఖల జిల్లా అధికారులు, మండల, అధికారులు, డి ఎల్ పి ఓ లు,ఎంపీడీవోలు, ఎంపీ ఓలు, ఏ పి ఓలు, ఏవోలు, ఏ ఈ ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

దేవాదాయ చట్టం సవరణకు గవర్నర్ ఆమోదం -దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ

అమరావతి జూలై 4 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: దేవాలయాల ఆస్తుల పరిరక్షణ కోసం దేవాదాయ చట్టం సవరణకు గవర్నర్ ఆవోదం తెలిపారని దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ తెలిపారు. దేవాదాయ చట్టం సెక్షన్ 83లో మార్పులు చేర్పులతో దేవాలయ ఆస్తుల పరిరక్షణ జరుగుతుందన్నారు. దేవాలయాల భూములు ఆక్రమణలను అడ్డుకోవడం కోసం రాష్ట్ర, జిల్లా స్థాయి కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

రాష్ట్ర స్థాయిలో సీసీఎల్ఏ, జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టరు అధ్యక్షతన కమిటీలు ఉంటాయన్నారు. రాష్ట్రంలో 4.53 లక్షల ఎకరాల దేవాలయాల భూములు ఉన్నాయని.. దేవాలయాల భుములంటే కొందరికి ఎండోమెంట్ పోరం బోకు భూములు అన్న అభిప్రాయం ఉందన్నారు. దుర్గగుడిలో ఈవో, పాలక వర్గం మధ్య వివాదాలు ఏమీ లేవని స్పష్టం చేశారు. పాలక మండలి తన పరిధి తెలుసుకోవాలని సూచించారు. వారి విధులు బాధ్యతలపై త్వరలోనే అవగాహన కల్పిస్తామని మంత్రి కొట్టు సత్యానారాయణ పేర్కొన్నారు.

మరో ప్రక్కసాంకేతిక విజ్ఞానం మరియు ఆర్థిక వ్యవస్థ.. ఈ రెంటి లో కూడా భారతదేశం నాయకత్వంవహిస్తున్నది"

న్యూఢిల్లీ, జులై 4:ఆంధ్ర ప్రదేశ్ లోని పుట్టపర్తి లో ఏర్పాటైనటువంటి సాయి హీరా గ్లోబల్ కన్ వెన్షన్ సెంటరు ను ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ వీడియో కాన్ఫరెన్సింగ్ మాధ్యం ద్వారా ప్రారంభించారు. ప్రపంచ వ్యాప్తం గా పలువురు ప్రముఖుల మరియు భక్తుల సమక్షం లో ఈ ప్రారంభ కార్యక్రమం సంపన్నమైంది.

సభికుల ను ఉద్దేశించి ప్రధాన మంత్రి ప్రసంగిస్తూ, కార్యక్రమం లో పాలుపంచుకొన్న వారందరి కీ అభినందనల ను తెలియ జేశారు. తాను వివిధ కార్యక్రమాల కు హాజరు కావలసి ఉన్న కారణం గా ఈ కార్యక్రమం లో స్వయం గా పాలుపంచుకోలేకపోతున్నట్లు ఆయన తెలిపారు. శ్రీ "సత్య సాయి యొక్క ఆశీస్సు లు మరియు ప్రేరణ లు ఈ రోజు న మనతో ఉన్నాయి" అని శ్రీ నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. ఆయన యొక్క మిశన్ ఈ రోజు న విస్తరించింది, మరి దేశం 'సాయి హీరా గ్లోబల్ కన్ వెన్షన్ సెంటర్' పేరు తో ఒక క్రొత్త ప్రధాన సమావేశ కేంద్రాన్ని ప్రారంభించుకొంటున్నందుకు తాను సంతోషిస్తున్నానని శ్రీ నరేంద్ర మోదీ అన్నారు. ఈ క్రొత్త కేంద్రం ఆధ్యాత్మికత తాలూకు అనుభూతి ని మరియు ఆధునికత్వం యొక్క వైభవాన్ని కలబోసుకొని వెలుగొందుతుందన్న విశ్వాసాన్ని ప్రధాన మంత్రి వ్యక్త పరచారు. ఈ కేంద్రం లో సాంస్కృతిక వైవిధ్యం, భావన పరమైన వైభవం కలబోసుకొన్నాయని, ఇది ఆధ్యాత్మికత్వం మరియు విద్య సంబంధి కార్యక్రమాల కు ఒక కేంద్రీయ బిందువు కాగలుగుతుందని పండితులు మరియు నిపుణులు ఇక్కడ గుమికూడి చర్చలు జరుపుతారన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

చేత గా రూపాంతరం చెందే దిశ లో వేగం గా పయనిస్తున్నప్పుడు ఏ ఆలోచన అయినా అత్యంత ప్రభావశీలమైంది గా మారుతుంది అని ప్రధాన మంత్రి అన్నారు. ఈ రోజు న సాయి హీరా గ్లోబల్ కన్ వెన్షన్ సెంటర్ ను దేశ ప్రజల కు అంకితం చేయడం తో పాటు శ్రీ సత్య సాయి గ్లోబల్ కౌన్సిల్ యొక్క నేత ల సమావేశం కూడా జరుగుతోందని ఆయన తెలిపారు. 'అభ్యాసం మరియు ప్రేరణ' అనేది ఈ కార్యక్రమాని కి ఇతివృత్తం గా ఉండడాన్ని ప్రధాన మంత్రి ప్రశంసిస్తూ, ఇది ప్రభావశీలం గా ఉండడమే కాకుండా ప్రాసంగికం గా కూడా ను ఉంది అని పేర్కొన్నారు. సమాజం యొక్క నాయకులు సత్ప్రవర్తన ను కలిగి ఉండాలి అనే అంశాని కి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఎందుకంటే సమాజం వారి ని అనుసరిస్తుంది అని శ్రీ నరేంద్ర మోదీ నొక్కి చెప్పారు. శ్రీ సత్య సాయి యొక్క జీవనం దీనికి ఒక సజీవ ఉదాహరణ గా నిలిచింది అని ఆయన అన్నారు. "ప్రస్తుతం భారతదేశం సైతం తన కర్తవ్యాల ను ప్రాధాన్య క్రమం లో నిర్దేశించుకొని ముందుకు సాగుతున్నది. స్వాతంత్ర్యాని కి వందేళ్ళ మైలు రాయి వైపు కదులుతూ మనం ఈ యొక్క అ మృత కాలాని కి 'కర్తవ్య కాలం' అని పేరు ను పెట్టుకొన్నాం. ఈ ప్రతిజ్ఞ లలో మన ఆధ్యాత్మిక విలువ ల యొక్క మార్గదర్శకత్వం మరియు భవిష్యత్తు కు సంబంధించిన సంకల్పాలు భాగం గా ఉన్నాయి. వీటిలో అభివృద్ధి మరియు వారసత్వం.. ఈ రెండూ ఉన్నాయి" అని ఆయన అన్నారు.ఆధ్యాత్మిక ప్రాధాన్యం కలిగిన స్థలాల పునరుద్ధరణ జరుగుతున్నట్లే, భారతదేశం సాంకేతిక విజ్ఞానం మరియు ఆర్థిక వ్యవస్థ లలో కూడాను నాయకత్వాన్ని వహిస్తున్నది అని ప్రధాన మంత్రి అన్నారు. భారతదేశం ప్రస్తుతం ప్రపంచం లో అగ్రగామి అయిదు ఆర్థిక వ్యవస్థల లో ఒకటి గా మారింది. ప్రపంచం లో మూడో అతి పెద్ద స్టార్ట్-అప్ ఇకోసిస్టమ్ కు భారతదేశం అండదండల ను అందిస్తోంది అని ప్రధాన మంత్రి స్పష్టం చేశారు. డిజిటల్ టెక్నాలజీ, ఇంకా 5జి వంటి రంగాల లో ప్రపంచం లోని ప్రముఖ దేశాల తో భారతదేశం పోటీ పడుతోందని కూడా ఆయన ప్రస్తావించారు. ప్రపంచం లో కెల్లా 40 శాతం రియల్ టైమ్ ఆన్ లైన్ ట్రాన్సాక్షన్స్ భారతదేశం లో చోటు చేసుకొంటున్నాయి అని ప్రధాన మంత్రి అన్నారు. పుట్టపర్తి జిల్లా ను అంతటినీ డిజిటల్ ఇకానమి వైపునకు తీసుకుపోవాలి అని భక్తుల కు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సంకల్పాన్ని నెరవేర్చాలని అంతా ఒక్కటై ముందడుగు వేశారంటే శ్రీ సత్య సాయి బాబా తదుపరి జయంతి కల్లా యావత్తు జిల్లా డిజిటల్ హోదా ను సాధిస్తుంది అని ఆయన అన్నారు.

"దేశం లో చోటు చేసుకొన్న పరివర్తన సమాజం లో ప్రతి ఒక్క వర్గం యొక్క తోడ్పాటుల ఫలితం" అని ప్రధాన మంత్రి వ్యాఖ్యానించారు. భారతదేశాన్ని గురించి మరింత గా తెలుసుకోవడం మరియు ప్రపంచం తో సంధానం కావడం లో గ్లోబల్ కౌన్సిల్ వంటి సంస్థ లు ఒక ప్రభావవంతమైనటువంటి మాధ్యం గా ఉన్నాయి అని ప్రధాన మంత్రి వ్యాఖ్యానించారు. ప్రాచీన ధర్మ గ్రంథాల ను గురించి ప్రధాన మంత్రి ప్రస్తావిస్తూ, సాధువుల ను పారే నీరు వంటి వారు గా భావించడం జరుగుతోంది, ఇలా ఎందుకు అంటే వారు వారి ఆలోచనల ను ఎన్నటికీ నిలిపి వేయరు, వారు వారి నడవడిక పరం గా ఎన్నటికీ అలసిపోరు అని ప్రధాన మంత్రి అన్నారు. "సాధువుల జీవనం వారి నిరంతర ప్రయాసల లో ప్రతిఫలిస్తూ ఉంటుంది" అని శ్రీ నరేంద్ర మోదీ అన్నారు. ఒక సాధువు ఎక్కడ పుట్టాడన్న సంగతి ఆయన అనుచరుల ను ఖాయం చేయదు అని ఆయన అన్నారు. భక్తజనుల దృష్టి లో నిజమైన సాధువు ఎవరు అంటే అది వారి స్వీయ కల్పన ను బట్టే ఉంటుంది. మరి అతడు వారి యొక్క విశ్వాసాల కు మరియు సంస్కృతుల కు ప్రతినిధి గా మారుతాడు అని ప్రధాన మంత్రి అన్నారు. సాధువులు అందరూ భారతదేశం లో వేల సంవత్సరాలు గా 'ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్' భావన ను పెంచి పోషిస్తూ వచ్చారు అని ఆయన అన్నారు. శ్రీ సత్య సాయి బాబా పుట్టపర్తి లో పుట్టినప్పటికీ కూడా ను ఆయన అనుచరుల ను ప్రపంచవ్యాప్తం గా గమనించవచ్చును. మరి ఆయన సంస్థల ను, ఆశ్రమాల ను భారతదేశం లోని ప్రతి రాష్ట్రం లో చూడవచ్చును అని ప్రధాన మంత్రి అన్నారు. భక్తజనులంతా భాష మరియు సంస్కృతి వంటి వాటి కి అతీతం గా ప్రశాంతి నిలయం తో ముడిపడ్డారు. మరి ఈ అభిలాషే భారతదేశాన్ని ఒకే సూత్రం లో పెనవేసి శాశ్వతత్వాన్ని సంతరింప చేస్తున్నది అని ఆయన వివరించారు.

సేవ చేసేందుకు ఉండేటటువంటి శక్తి అంశం లో సత్య సాయి ని గురించి ప్రధాన మంత్రి ఉట్టంకించారు. సత్య సాయి తో భేటీ అయ్యే అవకాశాన్ని గురించి మరియు సత్య సాయి యొక్క దీవెనల లో ఆశ్రయాన్ని పొందడాన్ని గురించి కృతజ్ఞత ను ప్రధాన మంత్రి గుర్తు కు తెచ్చుకొన్నారు. శ్రీ సత్య సాయి ఎంతో సులువు గా భావ గర్భితం అయినటువంటి సందేశాల ను చాటే వారు అని శ్రీ నరేంద్ర మోదీ జ్ఞప్తి కి తెచ్చుకొన్నారు. 'అందరిని ప్రేమించడం, అందరి కి సేవ చేయడం'; 'ఎప్పటికీ సాయపడడం, ఎవరిని బాధించకపోవడం'; 'తక్కువ మాట్లాడుతూ, ఎక్కువ పని ని చేయడం'; 'ప్రతి ఒక్క అనుభం ఒక పాఠమే – ప్రతి ఒక్క నష్టం లోనూ లాభం దాగివుంటుంది' వంటి చిరకాలిక ప్రబోధాల ను ఆయన స్ఫురణ కు తెచ్చారు. "ఈ బోధనల లో సూక్ష్మగ్రాహ్యత తో పాటు జీవనాని కి సంబంధించిన ఒక గాఢమైన తర్కం కూడా ఇమిడి ఉంది" అని ప్రధాన మంత్రి అన్నారు. గుజరాత్ లో భూకంపం సంభవించిన ప్పుడు సత్య సాయి అందించిన మార్గదర్శకత్వం మరియు చేసిన సాయాల ను ప్రధాన మంత్రి తలచుకొన్నారు. శ్రీ సత్య సాయి యొక్క ప్రగాఢమైన దయాపూరిత ఆశీర్వాదాల ను శ్రీ నరేంద్ర మోదీ గుర్తు కు తెచ్చుకొంటూ 'మానవ సేవే – మాధవ సేవ' అని సత్య సాయి తలపోశారు అని పేర్కొన్నారు.

భారతదేశం వంటి ఒక దేశం లో ధార్మిక సంస్థ లు మరియు ఆధ్యాత్మిక సంస్థ లు సమాజ సంక్షేమం లో సదా కేంద్ర స్థానం లో నిలచాయి అని ప్రధాన మంత్రి అన్నారు. ప్రస్తుతం అమృత కాలం లో మనం అభివృద్ధి కి వేగాన్ని జత చేస్తున్నప్పుడు సత్య సాయి ట్రస్టు వంటి సంస్థ లు దీని లో ఒక ప్రముఖ పాత్ర ను పోషించవలసి ఉంది అని ప్రధాన మంత్రి అన్నారు.

బాల వికాస్ వంటి కార్యక్రమాల ద్వారా క్రొత్త తరం లో సాంస్కృతిక భారతదేశాన్ని సత్య సాయి ట్రస్టు యొక్క ఆధ్యాత్మిక విభాగం తయారు చేస్తున్నందుకు హర్షాన్ని ప్రధాన మంత్రి వ్యక్తం చేశారు. దేశం నిర్మాణం లోను, సమాజం సశక్తీకరణ లోను సత్య సాయి ట్రస్టు యొక్క ప్రయాసల ను గురించి ప్రధాన మంత్రి ప్రముఖం గా ప్రకటిస్తూ, ప్రశాంతి నిలయం లోని అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానం తో కూడినటువంటి ఆసుపత్రి ని గురించి, అలాగే కొన్నేళ్ళుగా ఉచితం గా విద్య ను బోధిస్తున్నటువంటి పాఠశాలల ను మరియు కళాశాలల ను గురించి కూడా ప్రస్తావించారు. సత్య సాయి తో అనుబంధం కలిగినటువంటి సంస్థ లు అంకిత భావం తో పాటుపడుతూ ఉన్న సంగతి ని గురించి సైతం ఆయన వివరించారు. 'జల్ జీవన్ మిశన్' లో భాగం గా ప్రతి ఒక్క గ్రామాన్ని స్వచ్ఛమైన నీటి సరఫరా సదుపాయం తో జోడించడం జరుగుతోంది, మరి మారుమూల గ్రామాల కు ఉచితం గా నీటి ని అందించే మానవీయ కృషి లో సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ ఒక భాగస్వామి అయింది అని ఆయన అన్నారు.

భారతదేశం తీసుకొన్న మిశన్ లైఫ్ వంటి శీతోష్ణస్థితి సంబంధి కార్యక్రమాల ను మరియు ప్రతిష్టాత్మకమైనటువంటి జి-20 అధ్యక్షత ను ప్రపంచం గుర్తించిన సంగతి ని ప్రధాన మంత్రి తన ప్రసంగం లో ప్రస్తావించారు. 'ఒక భూమి, ఒక కుటుంబం, ఒక భవిష్యత్తు' తాలూకు ఇతివృత్తాన్ని గురించి ఆయన ప్రముఖం గా పేర్కొన్నారు. భారతదేశం పట్ల ప్రపంచం లో ఆసక్తి పెరుగుతూ ఉండడాన్ని ప్రధాన మంత్రి ప్రస్తావిస్తూ, ఐరాస ప్రధాన కేంద్రం లో అనేక దేశాలకు చెందిన వారు పోగయి యోగ అభ్యాసం కార్యక్రమం లో పాలుపంచుకోవడం ద్వారా ప్రపంచ రికార్డు ను నెలకొల్పడాన్ని గురించి కూడా ఆయన ప్రస్తావించారు. యోగ తో పాటుగా ఆయుర్వేద ను, దీర్ఘకాలం పాటు ఆచరించదగినటువంటి జీవన సరళి అభ్యాసాల ను భారతదేశం వద్ద నుండి ప్రజలు స్వీకరిస్తున్నారని కూడా ఆయన అన్నారు. చోరీ కి గురి అయిన కళాఖండాల ను ఇటీవల భారతదేశాని కి తిరిగి ఇచ్చివేస్తున్న సంగతి ని కూడా ఆయన ప్రస్తావించారు. ''ఈ ప్రయాసల కు వెనుక మన సాంస్కృతిక భావజాలం అనేది మన అతి పెద్ద బలం గా ఉంటున్నది. ఈ కారణం గా ఈ తరహా ప్రయాసల లో సత్య సాయి ట్రస్టు వంటి సాంస్కృతిక సంస్థ లు మరియు ఆధ్యాత్మిక సంస్థ లు ఒక పెద్ద పాత్ర ను పోషించవలసివుంది'', అని ప్రధాన మంత్రి అన్నారు.

రాబోయే రెండు సంవత్సరాల లో కోటి మొక్కల ను నాటాలి అనేటటువంటి ఒక ప్రతిజ్ఞ ను తీసుకొన్న 'ప్రేమ్ తరు' కార్యక్రమాన్ని గురించి ప్రధాన మంత్రి ప్రముఖం గా ప్రకటించారు. ఇటువంటి కార్యక్రమాల ను సమర్థించడానికి .. అది మొక్కలు నాటడం కావచ్చు లేదా భారతదేశాన్ని ప్లాస్టిక్ కు తావు ఉండనటువంటి దేశం గా మార్చాలి అనే సంకల్పం కావచ్చు.. ముందుకు రావలసింది గా ప్రతి ఒక్కరి కి శ్రీ నరేంద్ర మోదీ విజ్ఞప్తి చేశారు. సౌర శక్తి మరియు స్వచ్ఛ శక్తి వంటి ఐచ్ఛికాల ద్వారా ప్రేరణ ను పొందాలి అని కూడా ప్రజల ను ఆయన కోరారు.

శ్రీ అన్న రాగి-జావ ను ఆంధ్ర లో సుమారు 40 లక్షల మంది విద్యార్థుల కు అందించేందుకు సత్య సాయి సెంట్రల్ ట్రస్టు తీసుకొన్న కార్యక్రమాన్ని ప్రధాన మంత్రి కొనియాడారు. శ్రీ అన్న తాలూకు ఆరోగ్య సంబంధి ప్రయోజనాల ను గురించి ప్రధాన మంత్రి వివరిస్తూ, ఈ కోవ కు చెందిన కార్యక్రమాల తో ఇతర రాష్ట్రాలు జత పడితే దేశం భారీ ప్రయోజనాన్ని పొందగలుగుతుంది అని ప్రధాన మంత్రి అన్నారు. "శ్రీ అన్న వల్ల స్వస్థత సమకూరుతుంది, మరి దీని లో అనేక సంభావ్యత లు కూడా ఉన్నాయి. మన అందరి ప్రయాస లు ప్రపంచ స్థాయి లో భారతదేశం యొక్క శక్తి సామర్థ్యాల ను పెంపొందింప చేస్తాయి; భారతదేశం యొక్క గుర్తింపు ను బలపరుస్తాయి" అని కూడా ఆయన అన్నారు.

"సత్య సాయి యొక్క దీవెన లు మనందరి కి ఉన్నాయి. ఈ శక్తి తో, మనం ఒక అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించి, మరి యావత్తు ప్రపంచాని కి సేవల ను అందించాలన్న మన సంకల్పాన్ని నెరవేర్చుకొందాం." అంటూ ప్రధాన మంత్రి తన ప్రసంగాన్ని ముగించారు.

పుట్టపర్తి లో శ్రీ సత్య సాయి బాబా ప్రధాన ఆశ్రమమైన ప్రశాంతి నిలయం లో 'సాయి హీరా గ్లోబల్ కన్ వెన్షన్ సెంటర్' అనే కొత్త భవనాన్ని శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్టు నిర్మించింది. ఈ భవన నిర్మాణాని కి వితరణశీలి శ్రీ ర్యూకో హిరా భూరి విరాళాన్ని అందించారు. సాంస్కృతిక ఆదాన ప్రదానాల ను, ఆధ్యాత్మికత్వాన్ని, ప్రపం

పోడు భూముల పట్టాలతో గిరిజన బతుకులకు భరోసా : మంత్రి వేముల

నిజామాబాద్, జులై 4: రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న పోడు పట్టాలతో గిరిజనులకు అస్తిత్వం, భరోసాను కల్పించిన ఘనత సీఎం కేసీఆర్‌దే నని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండలం తాళ్ళపల్లి గ్రామంలో 1011 మంది గిరిజనులకు పోడు పట్టాలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో లక్షా 50 వేల మంది గిరిజనులకు 4 లక్షల ఎకరాల పట్టాలు అందజేస్తున్నామని వెల్లడించారు.

నిజామాబాద్ జిల్లాలో 4300 మందికి 8,600 ఎకరాలు అందిస్తున్నామన్నారు. గతంలో వ్యవసాయం చేసుకునే సందర్భంలో అడవి బిడ్డలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. పంట వేసిన నుంచి ధాన్యం చేతికి వచ్చే వరకు ఇబ్బందులు పడ్డారని వెల్లడించారు. అలాంటి పరిస్థితుల నుంచి గౌరవ ప్రదంగా వ్యవసాయం చేసుకునే స్థాయికి తీసుకొచ్చిన ఘనత కేసీఆర్‌దే నని అన్నారు.

దేశానికి స్వాతంత్ర్యం వచ్చినపుడు ఎంత సంతోష పడ్డానో గిరిజనులకు పోడు పట్టాలు ఇస్తున్నపుడు అంతే సంతోషం గా ఉందన్నారు. గిరిజనుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు తరువాత జరిగిన మార్పుపై ప్రజల్లో చర్చ జరగాలని పేర్కొన్నారు .

గిరిజన తండాలో తీజ్ భవన్ నిర్మించేందుకు సీఎం కేసీఆర్ కు విన్నవించానని త్వరలో అనుమతి వస్తుందని ఆశిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

11న తిరుమలలో ఐదుగంటల పాటు దర్శనం నిలిపివేత

తిరుపతి, జులై 4: తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో జూలై 11న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహిస్తున్నట్లు టీటీడీ అధికారులు తెలిపారు. జూలై 17వ తేదీన ఆణివార ఆస్థానం సందర్భంగా ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. సంవత్సరంలో నాలుగుసార్లు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనాన్ని నిర్వహిస్తారని వివరించారు. ఉగాది ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవం , వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు మంగళవారం ఆలయ శుద్ధి కార్యక్రమం జరుగుతు ందని వెల్లడించారు. ఇందులో భాగంగా ఉదయం 6 గంటలకు ప్రారంభమయ్యే తిరుమంజనం కార్యక్రమం 5గంట లపాటు కొనసాగనుందని తెలిపారు. ఈ ఐదు గంటల పాటు భక్తులకు స్వామివారి దర్శనం ఉండదని తెలిపారు.

వాహనాలతో శబ్ద కాలుష్యం చేసి, ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు తప్పవు-అదనపు ఎస్పీ చంద్రయ్య

రాజన్న సిరిసిల్ల, జులై 4:(నేటినిజం ప్రతినిధి): సిరిసిల్ల పట్టణంలో భారీ శబ్దాలు చేస్తూ నడిపే వాహనాలపై పోలీసులు మంగళవారంస్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సైలెన్సర్లను మార్చి శబ్ద కాలుష్యానికి కారణమవుతున్న 55 వాహనాలను సీజ్ చేయడంతో పాటు జరిమానాలు విధించారు. వాటి యొక్క సైలెన్సర్లను తొలగించి, సిరిసిల్ల పట్టంములోని అంబేద్కర్ చౌక్ వద్ద రోడ్ రోలర్ తో ధ్వంసం చేశారు. అనంతరం ఆ వాహనాలకు కొత్త సైలెన్సర్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ

శబ్దకాలుష్యానికి కారణమయ్యే సైలెన్సర్లను వాహనాలకు బిగించే మెకానిక్ లపై కేసులు నమోదు చేస్తామని, శబ్దకాలుష్యానికి కారణమయ్యే సైలెన్సర్లను బిగించి రెండవసారి పట్టుబడిన వాహనదారుల వాహనాలను సీజ్ చేయడంతోపాటు, కేసులు నమోదుచేసి న్యాయస్థానాల్లో హాజరుపరుస్తామని హెచ్చరించారు. సీజ్ చేసిన వాహనాలను న్యాయస్థానం ద్వారా విడిపించుకోవడం అంతనులువు కాదని, అనేక ఇబ్బందులు ఎదురవుతాయని తెలిపారు. శబ్దకాలుష్యానికి కారణమయ్యే సైలెన్సర్లను వాహనాలకు మెకానిక్ లు బిగించవద్దని వాహనాలు పట్టుబడిన సందర్భాలలో వివరాలు సేకరించి ఆటోమోబైల్ దుకాణాదారులు, మెకానిక్ పై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. భారీ శబ్దాలను చేస్తున్న వాహనాల వల్ల గుండె జబ్బులు కలిగిన వారు, వయస్సు మీదపడిన వృద్ధులు భయపడుతున్న పరిస్థితులు ఎదురవుతున్నాయని చెప్పారు. కంపెనీ ద్వారా తక్కువ శబ్దం కలిగిన సైలెన్సర్ల స్థానంలో కొందరు ఇతర సైలెన్సర్లను బిగించి శబ్ద కాలుష్యానికి కారణమవుతున్నారాని,అలాంటి వాహనాలపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆదనపు ఎస్పీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల టౌన్ సిఐ అనిల్ కుమార్, ట్రాఫిక్ ఎస్ఐ రాజు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా "రాణా దివస్"

-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

-ఇల్లంతకుంటలో ప్రజల వద్ద నుండి 56 ఫిర్యాదులు స్వీకరణ

రాజన్న సిరిసిల్ల, జులై 4:(నేటినిజం ప్రతినిధి): ప్రజలకు మరింత చేరువగా పోలిసింగ్ వెళ్ళడానికి, వారి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా "రాణా దివస్" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్లో మంగళవారం రోజున జిల్లా ఎస్పీ ''రాణా దివస్'' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం నుండి ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల వద్ద నుండి 56 అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారం కోసం వెనువెంటనే అధికారులకు ఆదేశాలు జరిచేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూప్రజలకు పోలీస్ లపై నమ్మకం కలిగేలా,దివ్యాంగులు, వృద్ధులు,దూరప్రాంతల నుండి తన కార్యాలయనికి రాలేని వారి వద్దకే పోలీస్ సేవలు అందలనే ఉద్దేశ్యంతో "రాణా దివస్" కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, గ్రామాల్లో ఎప్పటికప్పుడు కమ్యూనిటీ పోగ్రామ్స్ నిర్వహిస్తు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారితో మమేకం అవుతూ గ్రామాలలో శాంతి భద్రతను పరిరక్షణకై కృషి చేస్తున్నామని అన్నారు. ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వయంగా స్వీకరించి వారి సమస్యలని అడిగి తెలుసుకుని అట్టి సమస్యల పరిష్కారం కోసం అధికారులను ఆదేశించడం జరిగిందని, తమ పరిధిలో లేని సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకవెళ్తామని,సమస్యల పరిష్కారం అయ్యేంతవరకు ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతున్నరు. భూ తగాధాలలో క్రిమినల్ సమస్య ఉన్న ఫిర్యాదులలో ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలని అధికారులను ఆదేశించామని, సివిల్ సమస్యకు సంబంధించిన పిర్యాదులను కోర్టులో పరిష్కరించుకోవాలని దానికోసం లీగల్ సర్వీసెస్ అథారిటీ వాళ్ళతో అవగాహన కల్పిస్తాం అన్నారు. ఇరు వర్గాల మధ్య మధ్యవర్తిత్వం చేస్తూ సమస్యలు పరిష్కరిస్తామని, డబ్బులు వసూలు చేసే వారిపై మాకు ఫిర్యాదులు వస్తే చట్టపరపైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు. శాంతి భద్రతలను కాపాడటానికి పోలీస్ శాఖ సమర్థవంతంగా విధులు నిర్వహిస్తుదని,శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠినమైన చర్యలు తప్పవని,శాంతి భద్రతలను పరిరక్షించడంలో జిల్లా పోలీస్ శాఖ కీలకంగా వ్యవహరిస్తుందన్నారు.

వేములవాడరూరల్,ఎల్లారెడ్డిపేట్ ,వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ లలో నిర్వహించిన ''రాణా దివన్'' కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులపై 28 ఎఫ్ఐఆర్ కేసులు నమోదు చేయడం జరిగిందని, కొన్ని ఫిర్యాదులలో ఇరు వర్గాల వారిని పిలిపించి వారి సమస్యలను పరిష్కరించామని, సివిల్ సమస్య ఉన్న పిర్యాదులలో కోర్టు వెళ్లాలని సూచించమని, కోర్టుని ఏ విధంగా సంప్రదించలో లీగల్ సర్వీసెస్ అథారిటీ వాళ్ళతో మాట్లాడి అవగాహన కల్పించడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో సిఐ ఉపేందర్, ఎస్ఐ రాజేష్ పాల్గొన్నారు.

ప్రతి వ్యక్తి దీర్ఘ-కాల సంపద సృష్టి కలని నిజం చేసేందుకు "హర్ ఘర్ సిప్" కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆదిత్య బిర్లా సన్ లైఫ్ మ్యూచువల్ ఫండ్

హైదరాబాద్, జులై 4:వ్యక్తులు ఎంత పెద్దవారైనా, చిన్నవారైనా, దీర్ఘకాల సంపదను సృష్టించాలనే వారి కలను నిజం చేసేందుకు వారిని శక్తివంతం చేయడానికి "హర్ ఘర్ సిప్" కార్యక్రమాన్ని ఆదిత్య బిర్లా సన్ లైఫ్ మ్యూచువల్ ఫండ్ (ఒఒఒఈ) ప్రారంభించింది. ఏబీఎస్ఎల్ఎంఎఫ్ భారతదేశంలోని తన అన్ని శాఖలలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ సందర్భంగా ఆదిత్య బిర్లా సన్ లైఫ్ ఏఎంసీ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డ సీఈఓ శ్రీ ఎ. బాలసుబ్రమణియన్ మాట్లాడుతూ, "ఏబీఎస్ఎల్ఎమ్ఎఫ్‌లో మేం అన్ని కుటుంబాలు కష్టపడి సంపాదించిన డబ్బును ఒక ఉత్పత్తిలో క్రమం తప్పకుండా పెట్టుబడి పెట్టేలా చూసేందుకు కట్టుబడి ఉన్నాం. అది వారి క్రమశిక్షణకు దీర్ఘకాలిక ప్రాతిపదికన వారికి ప్రతిఫలాలను అందిస్తుంది. ఈ లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకుని మేం భారతదేశం అంతటా 'హర్ ఘర్ సిప్' కార్యక్రమాన్ని ప్రారంభించాం. రాబోయే నెలల్లో, మా పటిష్ఠమైన ఫీల్డ్ డిస్ట్రిబ్యూషన్ టీమ్, సంపద సృష్టి కోసం ఎక్కువ కాలం పాటు సిప్ పెట్టుబడి పెట్టడం వల్ల కలిగే ప్రయోజనాలపై కస్టమర్‌లకు అవగాహన కల్పిస్తుంది. ప్రతి వ్యక్తి దీర్ఘకాలిక సంపద సృష్టి కలను నిజం చేయడమే మా ప్రయత్నం" అని అన్నారు. ఆదిత్య బిర్లా సన్ లైఫ్ మ్యూచువల్ ఫండ్ - దీర్ఘకాలిక మదుపరుల నుండి "కోటీశ్వరులను" తయారు చేస్తోంది. ఒక ఉదాహరణ ఉంది. మీరు 2000 సంవత్సరం ప్రారంభం నుండి ప్రతి నెలా రూ.10,000 ఆదా చేసి ఉంటే అప్పుడు మీరు సంచిత పొదుపు 31 మార్చి 2023 నాటికి రూ.27.8 లక్షలు. బదు లుగా, మీరు నిఫ్టీ 50 టీఆర్ఐలో ప్రతి నెలా రూ.10,000తో సిప్ ని ప్రారంభించినట్లయితే అప్పుడు పెట్టుబడి సంచిత విలువ ఇదే కాలానికి రూ. 1.8 కోట్లు. అనేక మార్కెట్ క్రాష్‌లు, ఆర్థిక తిరోగమనాలు, మహమ్మారి బెడదలు ఉన్నప్పటికీ, నిఫ్టీ 50 టీఆర్ సూచిక పైన పేర్కొన్న సమయంలో 12.6 శాతం కాంపౌండెడ్ వార్షిక వృద్ధి రేటును సాధించింది. 5 సంవత్సరాల కంటే ఎక్కువ పెట్టుబడి పెట్టినప్పుడు సిప్ సానుకూల రాబడిని ఇచ్చిందని, 10 - 12 సంవత్సరాల వరకు ఎక్కువ కాల వ్యవధిలలో పెట్టుబడి పెట్టినప్పుడు 10 శాతం కంటే ఎక్కువ రాబడిని ఇచ్చినట్లు గత 22 సంవత్సరాల నిఫ్టీ 50 టీఆర్ఐ కాలక్రమ అధ్యయనం తెలియచేస్తోంది.

రజక సంఘం భవనం పనులకు నిధుల మంజూరు

రాజన్న సిరిసిల్ల, జులై 4:(నేటినిజం ప్రతినిధి): కొనరావుపేట గ్రామంలో రజక సంఘం భవనం పనులకు రూ. 3 లక్షల నిధులను మంగళవారంజడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ-రాఘవరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా జడ్పీ క్యాంప్ కార్యాలయంలో నిధుల మంజూరు ఉత్తర్వుల కాపీని రజక సంఘం అధ్యక్షులు చెక్కపల్లి చంద్రయ్యకు జడ్పి చైర్ పర్సన్ అందజేశారు.

ఈ సందర్భంగా జడ్పీ నిధుల నుండి భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసినందుకు జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణకి కుల సంఘం అధ్యక్షులు చెక్కపల్లి చంద్రయ్య, నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రభాకర్ రావు, సీనియర్ నాయకులు న్యాలకొండ రాఘవరెడ్డి, రజక సంఘం అధ్యక్షులు చెక్కపల్లి చంద్రయ్య ఉన్నారు.

స్వామి వివేకానందకు అల్ఫోర్స్ ఘన నివాళి

కరీంనగర్, జులై 4: (నేటినిజం ప్రతినిధి): స్వామి వివేకానంద దేశ భక్తికి మరియు ధృడ సంకల్పానికి మారుపేరని నిర్విరామకృషికి నిర్వచనమని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా? వి.నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో స్వామి వివాకానంద వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. అంతకు ముందు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి స్వామి వివేకానంద చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశం నేడు బ్రిటీష్ వారి చరలనుండి విముక్తి పొందినదని మరియు అన్ని రంగాలల్లో పెద్దన్న పాత్ర పోషిస్తున్నదని గుర్తు చేస్తు వారి ప్రేరణ కారనంగానే కచ్చితమైన సంకల్పంతో విజయాలకు చిహనంగా మారారని అన్నారు. వారి సేవలు ప్రతీకని కొనియాడుతూ స్వాంతత్ర్య సమరయోధంలో కీలకంగా వ్యవహరించడవే కాకుండా భారత దేశ స్ఫూర్తిని ఇతరులలో నింపి నూతన శఖానికి బీజం వేశారని వారు తెలిపారు.

యువతకు నేటికి స్వామి వివాకానంద స్ఫూర్తి అని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని మరియు వారు చేసిన ప్రసంగాలు ఎంతో స్ఫూర్తిదాయకమని తెలుపుతూ ప్రత్యేకంగా యువతకు సామాజిక బాధ్యతల పట్ల అవగాహన కల్పించడంలో సఫలీకృతులైనారని అందుకు అనుగుణంగా యువత వారిచే పలు సూచనలు పొంది దేశ అభివృద్ధి వైపు పయనిస్తున్నారని వివరించారు. దేశ విదేశాల్లో వారి ప్రసంగాలతో నూతన వరవడిని సృష్టింపచేసి భారతదేశాన్ని ఇతర దేశాలకు ధీటుగా నిల్చిపెట్టారని చెప్పారు. గురుభక్తితో మరియు తల్లిదండ్రుల పట్ల ప్రేమ ఆప్యాతతో ఎవరికి అందలేనంతగా పలు విషయాలలో పరిజ్ఞాన్ని అమితంగా పెంపొందించుకొని విశ్లేషించి సమాజంలో ఉన్నత శిఖరాలను చాలా సులువుగా అందుకున్నారని కొనియాడారు.

తల్లిదండ్రుల పట్ల మరియు గరువుల పట్ల వివేకానందకు అమితమైన ప్రేమ ఉండేదని మరియు మర్యాద ప్రదర్శించేవారని గుర్తుచేస్తూ వారు కూడా వారి అడుగుజాడల్లో పయనించి విశేష పరిజ్ఞానానికి మరియు సృజనాత్మకతకు పెద్ద పీట వేయాలని అభిప్రాయపడ్డారు. వారి గొప్పతనం చరిత్ర పుటల్లో నిల్చిపోతుందని చాలా విలువైనదని చారిత్రాత్మకమైనదని చెప్పారు. జై వివేకానంద... పలు నృత్యాలు చాలా ఆకర్శనగా నిలిచాయి. జై జై వివేకానంద, జయహో భారత్... యువ భారత్,ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఒక మహిళ ముగ్గురు మైనర్ పిల్లలను రక్షించిన లేట్ పోలీసులు

రాజన్న సిరిసిల్ల, జులై 4:(నేటినిజం ప్రతినిధి): దిగువ మానేరు జలాశయం (ఎల్ ఎం డి) లో మంగళవారం నాడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఒక మహిళ ముగ్గురు మైనర్ బాలికను లేక్ పోలీసులు రక్షించారు. వివరాలు ఇలా ఉన్నాయి. కరీంనగర్ మండలంలోని బాబు పేట గ్రామానికి చెందిన సంపంగి కవిత (28) ఆమెకు చెందిన ముగ్గురు మైనర్ పిల్లలుతో కలిసి ఆత్మహత్యకు పాల్పడేందుకు డ్యాం నీటిలోకి దిగుతుండగా గస్తిలో ఉన్న లేక్ పోలీసులు గుర్తించారు. వెంటనే వారి వద్దకు వెళ్లి నిలువరించారు. కుటుంబ ఇబ్బందుల కారణంగా ఆత్మహత్యకు ప్రయత్నించినట్లు విచారణలో చెప్పారు. లేక్ అవుట్ పోస్ట్ ఆర్ఎస్ఐ ఏ సురేష్ సదరు మహిళ, మైనర్ పిల్లలకు కౌన్సిలింగ్ నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

పోలీస్ కమిషనర్ రివార్డ్ ప్రకటన

ఆత్మహత్యానికి పాల్పడిన ఓ మహిళ, మరో ముగ్గురు మైనర్ బాలలను రక్షించిన లేక్ పోలీస్ ఎస్ఐ సురేష్, హోంగార్డు ఆంజనేయులకు కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఎల్ సుబ్బరాయుడు రివార్డును ప్రకటించారు.

పోరాట స్ఫూర్తికి ప్రతీక దొడ్డి కొమురయ్య : జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవ రెడ్డి

రాజన్న సిరిసిల్ల, జులై 4:(నేటినిజం ప్రతినిధి): భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన యోధుడు దొడ్డి కొమురయ్య అని జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ అరుణా రాఘవ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ కోసం పోరాడి అమరుడైన తొలి వ్యక్తిగా ఆయన చరిత్రలో నిలిచారన్నారు. మంగళవారం కలెక్టరేట్ లో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి కార్యక్రమం ను నిర్వహించారు. ఈ వేడుకలకు జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ముఖ్య అతిథిగా హాజరై

యోధుడు దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి అదనపు కలెక్టర్ భీమ్యా నాయక్ తో కలిసి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ.. పోరాట స్ఫూర్తికి దొడ్డి కొమురయ్య ప్రతీక అని పేర్కొన్నారు. తెలంగాణ కోసం ఆయన చేసిన కృషిని కొనియాడారు. ఆయన పోరాటం ప్రజలందరికీ స్ఫూర్తినిస్తూనే ఉంటుందన్నారు. తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పడిన నాటి నుండి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గొల్ల, కుర్మల అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నారనీ అన్నారు. అందులో భాగంగానే గొర్రెల పంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. రైతుబంధు, రైతుబీమా, ఆసరా పింఛన్లు, కల్యాణలక్ష్మి తదితర పథకాలు బలహీన వర్గాల కుటుంబాలకు భరోసా కల్పిస్తున్నాయని చెప్పారు. జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ భీమ్యా నాయక్ మాట్లాడుతూ, తెలంగాణలో రైతులపై జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా జరిపిన పోరాటంలో అమరుడైన తొలి వ్యక్తి దొడ్డి కొమురయ్య అని అన్నారు. దొడ్డి కొమురయ్య మరణంతో రైతాంగ ఉద్యమం తెలంగాణ సాయుధ విప్లవంగా మారిందని అన్నారు. కార్యక్రమంలో కలెక్టరెట్ ఏవో బి గంగయ్య, జిల్లా బిసి అభివృద్ధి అధికారి రాఘవేందర్, డి దబ్బు లక్ష్మి రాజం, సిపిఓ శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్,జిల్లా పౌర సంబంధాల అధికారి దశరథం,బిసి నాయకులు, గొల్ల, కురుమ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు .

శాంతిభద్రతలు,శాఖ పరమైన పరిపాలన అంశలపై సమన్వయ సమావేశం

ఖమ్మం, జులై 4: (నేటినిజం ప్రతినిధి): జిల్లాలో శాంతిభద్రతలు,శాఖ పరమైన పరిపాలన అంశలపై ఖమ్మం పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్, భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ వినీత్, మహబూబాబాద్ ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలసి సమన్వయ సమావేశం మంగళవారం ఖమ్మం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగింది.

ఈ సందర్భంగా శాఖ పరమైన పలు అంశలపై అధికారులు చర్చించారు. కార్యక్రమంలో ఖమ్మం పోలీస్ కమిషనర్ కార్యాలయం, భద్రాద్రి కొత్తగూడెంజిల్లా ఎస్పీ కార్యాలయం, మహబూబాబాద్ జిల్లా ఎస్పీ కార్యాలయ మినిస్ట్రీయల్ స్థాఫ్, ఏసీపీ ప్రసన్న కుమార్ పాల్గొన్నారు.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas.
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com.